


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక


ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 9 సంచిక : 136 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ బుధవారం 21 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :9 ISSUE : 136 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA WED 21 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur







# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 9 సంచిక : 136 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : కాకినాడ | బుధవారం 21 జనవరి 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :9 ISSUE : 136 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : KAKINADA | WED 21 JANUARY 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్‌ను
# మించిన గమ్యస్థానం లేదు

- దావోస్ లో చంద్రబాబు టీమ్ బిజీ బిజీ
- ఒక్కసారి ఏపీకి వచ్చి చూడాలని పారిశ్రామికవేత్తలకు పిలుపు
- కూటమి ప్రభుత్వ వ్యాపార వేగం కళ్లారా చూడాలని సూచన




**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌ను మించిన ఉత్తమ పెట్టుబడుల గమ్యస్థానం మరొ కటి లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పారిశ్రా మికవేత్తలు స్వయంగా ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను, పెట్టుబడులకు ఉన్న సానుకూల వాతావరణాన్ని ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆయన ఆహ్వానిం చారు. రాష్ట్రంలో తాము పాటిస్తున్న 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాలను చూసిన తర్వాతే పెట్టుబడులపై నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు.ప్రస్తుతం స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సమావేశాల్లో పాల్గొంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంగళవారం సీఐఐ నిర్వహించిన "ఇండియా ఎట్ ది సెంటర్: ది జాగ్రఫీ ఆఫ్ గ్రోత్ – ది ఆంధ్రప్రదేశ్ అడ్వాంటేజ్" అనే సెషన్‌లో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ కేవలం పెట్టుబడుల గమ్యస్థానం మాత్రమే కాదని,

- మిగతా 7లో...





# మీవల్లే పోలీసులపై నమ్మకం పెరిగింది..

**మహిళా కానిస్టేబుల్ జయశాంతికి మంత్రి అనిత అభినందనలు**

- విధి నిర్వహణలో చూపిన చొరవను ప్రత్యేకంగా అభినందించిన మంత్రి
- జయశాంతి చర్య పోలీసులపై ప్రజల నమ్మకాన్ని పెంచిందన్న అనిత
- త్వరలో కలుద్దామని కానిస్టేబుల్‌కు హామీ ఇచ్చిన హోంమంత్రి

**పెన్ పవర్ డెస్క్:**మహిళా కానిస్టేబుల్ జయశాంతిపై ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ప్రశంసలు కురిపించారు. ఆమెకు స్వయంగా ఫోన్ చేసి అభినందించారు. విధి నిర్వహణలో లేనప్పటికీ సమాజం పట్ల

- మిగతా 7లో...



## ఫ్రాన్స్ షాంపేన్ పై 200 శాతం పన్ను.. ట్రంప్ తాజా వార్నింగ్

- అమెరికా శాంతి మండలిలో చేరబోనన్న ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్
- తన ఆహ్వానాన్ని తిరస్కరించడంపై ట్రంప్ సీరియస్
- ఫ్రాన్స్ నుంచి అమెరికా దిగుమతి చేసుకునే షాంపేన్, వైన్ లపై భారీ సుంకాలు

- మిగతా 7లో...



## ఆ కంపెనీని కొనమంటారా, వద్దంటారా...

**ఎక్స్ యూజర్లను అభిప్రాయం అడిగిన ఎలాన్ మస్క్**

- ర్యాన్‌ఎయిర్ సీఈఓతో మాటల యుద్ధం తర్వాత మస్క్ సంచలన పోల్
- ఎయిర్‌లైన్స్‌ను కొనుగోలు చేయాలా అని ఎక్స్‌లో యూజర్ల అభిప్రాయ సేకరణ
- విమానాల్లో స్టార్‌లింక్ వైఫై ఏర్పాటుపై వివాదంతో మొదలైన గొడవ
- కొనుగోలుకు అనుకూలంగా 76 శాతానికి పైగా యూజర్ల ఓటు
- ఒకరినొకరు 'ఇడియట్' అంటూ దూషించుకున్న ఇద్దరు సీఈఓలు

- మిగతా 7లో...

## ఇకపై నితిన్ నబినే నా బాస్..
# నేను కార్యకర్తను మాత్రమే

- బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నితిన్ నబిన్
- పార్టీ చరిత్రలో అత్యంత పిన్న వయస్కుడైన జాతీయ అధ్యక్షుడిగా గుర్తింపు
- నూతన అధ్యక్షుడిని అభినందించిన మోదీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్
- వికసిత భారత్ లక్ష్య సాధనలో నబిన్ నాయకత్వం కీలకమన్న ప్రధాని

- మిగతా 7లో...



# అసెంబ్లీ నుంచి అలిగి వెళ్లిపోయిన గవర్నర్..

**తమిళనాడులో మరో వివాదం**

- సీఎం స్టాలిన్ వర్సెస్ గవర్నర్ ఆర్.ఎన్.రవి
- అసెంబ్లీలో జాతీయ గీతం ఆలపించలేదని ఆరోపించిన గవర్నర్
- తాను కోరినా స్పీకర్ వినిపించుకోలేదని ఆగ్రహం



**పెన్ పవర్ డెస్క్:**తమిళనాడు అసెంబ్లీలో మరో వివాదం రేగింది. అసెంబ్లీ సమావేశాలను ప్రారంభించి ప్రసంగించాల్సిన గవర్నర్ మధ్యలోనే వెళ్లిపోయారు. సభలో జాతీయ గీతం పాడాలని కోరినా సభాపతి వినిపించుకోలేదని లోక్‌భవన్ వెల్లడించింది. దేశంలోని అన్ని శాసన సభలలో గవర్నర్ ప్రసంగానికి ముందు జాతీయ గీతాలాపన చేయడం సంప్రదాయంగా కొనసాగుతోందని, స్టాలిన్ సర్కారు మాత్రం ఈ సంప్రదాయాన్ని బ్రేక్ చేస్తోందని పేర్కొంది. దీనికి నిరసనగా గవర్నర్ ఆర్.ఎన్.రవి అసెంబ్లీ

- మిగతా 7లో...



## వైఎస్ వివేకా హత్య కేసు..
# సుప్రీంకోర్టులో కీలక పరిణామం

- ఈ కేసులో తదుపరి దర్యాప్తు అవసరమా అని సీబీఐని ప్రశ్నించిన ధర్మాసనం
- ఎవరిని విచారించాలనుకుంటున్నారో చెప్పాలని ఆదేశం
- తదుపరి విచారణ ఫిబ్రవరి 5కి వాయిదా

**పెన్ పవర్ డెస్క్:**మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు లో సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటుచేసు కుంది. ఈ కేసులో తదుపరి దర్యాప్తు అవసరమా? అనే అంశంపై సీబీఐని సుప్రీంకోర్టు స్పష్టంగా ప్ర శ్నించింది. ఎవరిని కస్టడీలోకి తీసుకుని విచారించా లనుకుంటున్నారో, ఏయే అంశాలపై మరింత విచారణ అవసరమో వివరంగా తెలపాలని ధర్మాసనం ఆదేశించింది. అనంతరం కేసు విచారణను ఫిబ్రవరి 5కి వాయిదా వేసింది.వివేకా హత్య కేసులో తదుపరి దర్యాప్తుపై ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను

- మిగతా 7లో...

# నేల విషతుల్యమవుతోంది

- సేంద్రియ వ్యవసాయంపై సదస్సులో పాల్గొన్న నారాయణ, చిన్న జీయర్ స్వామి
- ప్రతి రైతు సేంద్రియ సాగు వైపు మళ్లాలన్న నారాయణ
- అత్యాశ వల్ల ప్రకృతి నాశనం అవుతోందన్న జీయర్ స్వామి



**పెన్ పవర్ డెస్క్:**నేలకొండపల్లిలోని సిద్ధార్థ యోగ విద్యాలయంలో సేంద్రియ వ్యవసాయంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రసాయన ఎరువులు, పురుగుల మందుల అధిక వినియోగంతో నేల విషతుల్యమవుతోందని, దీని ప్రభావం

- మిగతా 7లో...

# క్యాసినోలు, రికార్డింగ్ డ్యాన్సులకు విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చారు



- సంక్రాంతి పండుగను అడ్డంపెట్టుకుని విచ్చలవిడిగా వ్యవహరించారన్న కల్యాణి
- మహిళలు బట్టలు విప్పి నాట్యాలు చేయాలంటూ కూటమి నేతలు బూతులు మాట్లాడారని ఆరోపణ
- ప్రభుత్వం ఒక్క కేసు కూడా నమోదు చేయలేదని మండిపాటు

- మిగతా 7లో...

# అధికారులు ..మీ సొంత వాహనమైతే ఇలానే చేస్తారా?



**సీతానగరం, పెన్ పవర్, జనవరి 20:**సీతానగరం మండలంలోని రఘుదేవపురం గ్రామపంచాయతీ పరిధిలోని స్వచ్ఛ భారత్ లో భాగంగా ఏర్పాటు చేసిన చెత్త వాహనం మూలకు చేరింది. గత వైకాపా ప్రభుత్వం హయాంలో ఈ పంచాయతీకి చెత్త వాహనాన్ని సమకూరింది ఆ తర్వాత కనీస మరమ్మత్తులు చేపట్టకపోవడంతో వాహనం తుప్పు పట్టి మూలకు చేరింది. దీంతో చెత్త తొలగింపునకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అధికారులు నిర్లక్ష్యం వల్లే చెత్త తరలించే వాహనాలు నిరుపయోగంగా మారాయన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపించి వాహనాలకు మరమ్మతు చేయించకపోతే వాహనాలు తుప్పుపట్టడం ఖాయమని, ప్రజాధనం దుర్వినియోగం అవ్వడం తథ్యమని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వాహనాలకు సర్వీసింగ్ చేయించి వినియోగంలోకి తీసుకురావాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పెన్ పవర్

పోలవరం - ఏలూరు

తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

## రూరల్ పంచాయతీల్లో

# ప్రజా ధనం దుర్వినియోగం ?

- అధికారుల పర్యవేక్షణ లేక అడ్డగోలు ఖర్చులు
- హుక్కంపేట పంచాయతీలో ఆదాయాన్ని మించిన ఖర్చులు
- విజిలెన్స్, లేదా ఆడిట్ విచారణ జరపాలని ప్రజా సంఘాలు డిమాండ్



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 20**

రాజమహేంద్రవరం రూరల్ మండలం లోని పంచాయతీలు అవినీతి, అక్రమాల ఊబిలో కూరుకుపోయాయని, పాలక వర్గాలు లేక, అధికారుల పర్యవేక్షణ లేక పంచాయతి అధికారుల్లో జవాబుదారి తనం కొరవడిందని ప్రజా సంఘాలు ఆరోపణలు చేస్తూన్నాయి. ఇటువంటి ఆరోపణలు వచ్చినప్పుడల్లా సంబంధిత పంచాయితీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖల ఉన్నతాధికారులు తూతూ మంత్రంగా శాఖ పర విచారణ జరిపి నివేదికలను రూపొందించడం, చర్యలు మాత్రం షరా మామూలుగా బుట్ట దాఖలవుతూన్నాయని ప్రజా సంఘాలు విమర్శిస్తున్నాయి. రూరల్ మండలం లో మేజర్ పంచాయతీలు దశాబ్ద కాలంగా స్థానిక ఎన్నికలు జరగలేదు, పాలకవ ర్గాలు లేవు మండలంలో బొమ్మూరు, ధవళేశ్వరం, బొమ్మూరు, రాజవోలు , తొర్రేడు, కోలమూరు, వెంకట నగరం , సాటిలైట్ సిటీ, పిడింగొయ్యి 10 పంచాయతీలోనూ ఇవే పరిస్థితి నెలకొన్నాయి. ఇటీవల హుక్కంపేటలో పంచాయతీలో 2020 -2021, 2021 - 2022 ఆర్థిక సంవత్సరాల్లో వచ్చిన (సాధారణ నిధులు) ఆదాయానికి, చేసిన ఖర్చులకు పొంతన లేదని విమర్శలు వస్తున్నాయి. పంచాయతీకి ఆస్తి పన్ను లు, ఇతరిత్ర వచ్చిన అరకొరాదాయాన్ని , పంచాయతీ శాఖల ఉన్నతాధికారుల అనుమతులు లేకుండానే అడ్డగోలుగా ఖర్చులు చేశారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇక 2020 -2021 ఆర్థిక సంవత్సరంలో ఆదాయం రూ. 2. 22 కోట్ల రాగా, ఖర్చులు 2 కోట్ల 58 లక్షల రూపాయలు అయినట్లు తెలుస్తోంది. 2021 - 2022 ఆర్థిక సంవత్సరంలో ఆదాయం రూ. 2 కోట్ల 31 లక్ష ల రూపాయల రాగా, ఖర్చులు 2 కోట్ల 78 లక్ష రూపాయలు అయినట్లు తెలుస్తోంది. ఈ రెండు ఆర్థిక సంవత్సరాలలో చేసిన ఖర్చులను వివరాలు వారిగా పరిశీలిం చినట్లయితే , వచ్చిన ఆదాయం కన్నా చేసిన ఖర్చులే అధికమని ప్రజా సంఘాలు స్పష్టంగా ఆరోపిస్తున్నాయి. పై రెండు ఆర్థిక సంవత్సరాల్లో చేసిన పలు ఖర్చులను పరిశీలించిన, ట్రాక్టర్ మరమ్మతులు నిమిత్తం రూ.7 లక్షల 58 వేలు, డీజిల్ కు రూ. 12,77, లక్షలు ఖర్చు చేశారని తెలుస్తుంది. స్టేషనరీ ఖర్చు రూ. 17.32 లక్షలు, పైపులైను సామాగ్రి కొనుగోలుకు రూ. 25 లక్షల 09 వేలు, పైపులైనుల మరమ్మత్తుల నిమిత్తం రూ. 4.46 లక్షలు, జెసిబి నిర్వహణ ఖర్చు రూ.17. 29 లక్షలు, కార్యాలయం ఖర్చురూ. 7,13 లక్షలు, నిర్వహణ ఖర్చు రూ.12. 21 లక్షలు, కోవిడ్ సందర్భంగా క్లీనింగ్ , సిబ్బంది ఖర్చు రూ.4.50 లక్షలు, కంప్యూటర్ నిర్వహణ ఖర్చు రూ.1.69 లక్షలు, సభలు, సమావేశాలకు ఖర్చు రూ.3. 09 లక్షలు, పారిశుద్ధ్యపు పనిముట్ల విడిభాగాలు ఖర్చు రూ.15 .05లక్షలు ఖర్చు చేయగా 2020 -2021 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రచార ప్రకటనల నిమిత్తం రూ . 2.77 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. ఈ ఖర్చులకు సంబంధించి 90 శాతం మేర ఉన్నత అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేవని తెలుస్తుంది.

**పంచాయతీలకు మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక అధికారి అయినా...**

ఈ పంచాయతీలకు మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక అధికారి గా వ్యవహరిస్తున్నారు. ఆయన అనుమతి లేదని, ఎం బుక్ నిర్వహణ లేదని, వాస్తవానికి ప్రభుత్వ నిబంధనల మేరకు ఏ పంచాయతీలోనైనా ఎలక్ట్రికల్ సామాన్లు, స్టేషనరీ, బ్లీచింగ్ వంటి వస్తువులు కొనుగోళ్ళు చేయాలంటే ప్రభుత్వం గుర్తించిన రిజిస్టర్డ్ వ్యాపార, వాణిజ్య సంస్థల నుంచి కొనుగోలు చేయాల్సిందని ప్రజాసంఘాలు పేర్కొంటున్నాయి. ఖర్చులు గాని , కొనుగోళ్ళు గాని చేసే ముందు కూడా సంబంధిత పంచాయతీ ప్రత్యేక అధికారి ముందస్తు అనుమతులు, ఎం బుక్ నిర్వహణ చేయాల్సింది ఉండగా ఎలాంటి అనుమతులు లేకుండానే హుక్కంపేట పంచాయతీ తో పాటు, మిగతా పంచాయతీల్లోనూ ఇదే పందా నడుస్తుందని పై రెండు ఆర్థిక సంవత్సరాల్లో అడ్డగోలుగా ఖర్చులు చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తర్వాత ఆర్థిక సంవత్సరాల్లోను కోట్ల రూపాయల ప్రజాధనం, ప్రభుత్వ నిధులు దుర్వినియోగం తో పాటు, అడ్డగోలు ఖర్చులు జరిగాయని ప్రజా సంఘాలు, రాజకీయ పక్షాలు పలు అనుమానా లు వ్యక్తం చేస్తున్నారు. ఏమైనా రూరల్ పంచాయతీల్లో కొన్నళ్లుగా పాలకవర్గాలు లేకపోవడం, ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల అవినీతి, అక్రమాలకు అంతులేకుండా పోయిందని విమర్శలు వెల్లి వెతుతున్నాయి. జిల్లా కలెక్టర్, డీపీఓలకు ఎవరైనా ఆరోపణలు చేస్తే తూతూ మంత్రంగా శాఖా పర విచారణ జరపడం , ఆ నివేదికను బుట్ట దాఖలు చేసేలా ప్రజా ప్రతినిధులు, యూనియన్ నాయకుల అండతో ( ముడుపులు ముట్టజెప్పి అయినా సరే) తెర వెనుక యత్నాలు చేయడం గ్రామాధికారులకు పరిపాటయిందని పలువురు అంటున్నారు. ప్రభుత్వ నిధులు, ప్రజాధనం దుర్వినియోగానికి, ఆర్థిక ఆరోపణల పై విజిలెన్స్ , ఆడిట్ శాఖ అధికారులతో సమగ్ర విచారణ జరపాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అక్రమాలకు, అవకతవకలకు బాధ్యులైన వారిపై శాఖ పరంగాను, చట్టపరంగా ను క్రిమినల్ చర్యలు తీసుకోవడంతో పాటు, దుర్వినియోగమయిన నిధులను ఆర్.ఆర్ చట్ట ప్రకారం వసూళ్ళు చేసే విధంగా అక్రమార్క అధికారులపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపాలని , ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

## పెన్ పవర్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన బొడ్డు



**కోరుకొండ, పెన్ పవర్, జనవరి 20:** రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు రుడా చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి బూరుగుపూడి పార్టీ కార్యాలయంలో పెన్ పవర్ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొడ్డు వెంకటరమణ చౌదరి పత్రికా రంగంలో పెన్ పవర్ పత్రికకు ఒక ప్రత్యేకత ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కంటే కేశవరావు, మండల అధ్యక్షులు దూది కాంతారావు, రొంగల శ్రీను, కొయ్య సామ్యూల్, నూనె వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నూతన అధ్యక్షుడు గా నితిన్ నబీన్ ఎంపిక పట్ల హర్షం..



**కోరుకొండ, పెన్ పవర్,జనవరి 20 :**భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ఎంపిక పట్ల కోరుకొండ మండల బిజెపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. మంగళవారం కోరుకొండ బిజెపి కార్యాలయంలో మండల అధ్యక్షుడు అడపా సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు అడపా సుధీర్ కుమార్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి అధ్యక్షుడు నియామక ప్రక్రియ ప్రజాస్వామ్య పద్ధతిలో పారదర్శకంగా జరుగుతుందన్నారు. భారతీయ జనతా పార్టీలో ప్రతి సామాన్యుడు అంచలంచెలుగా ఎదిగే అవకాశం ఉందన్నారు. అందుకు ఉదాహరణ చాయి వాలా అయినటువంటి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయ్యారని సుధీర్ కుమార్ అన్నారు. బిజెపి ఆధ్వర్యంలో ఎన్నో సంస్కరణలు అమలు అవుతున్నాయన్నారు. ఉపాధి హామీ పథకంలో 100రోజుల పని దినాలను 125 రోజులకు పెంచడం జరిగిందన్నారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 10% ఉపాధి హామీ నిధులు విడుదల అయ్యో వన్నారు. ప్రస్తుతం 60% కేంద్ర ప్రభుత్వం, 40% రాష్ట్ర ప్రభుత్వాల నిధుల భాగస్వామ్యంతో ఉపాధి హామీ పథకం అమలు జరుగనున్నదని అన్నారు .14 రోజులలో పని అడిగిన వారికి పని కల్పించకపోతే సంబంధిత అధికారులపై చర్యలతో పాటు 14 రోజులకు సదరు వేతనదారులకు ఖాతాలో వేతనం జమ అయ్యేలాగా ప్రభుత్వం కొత్త చట్టం తీసుకు వచ్చిందని వివరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు నియామకానికి హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో మద్దిపాటి రజని, చీర్ల రాధాకృష్ణ నీల పాల వెంకన్న, తగరంపూడి గణపతి, ఇళ్ల శివప్రసాద్, చింతల కన్నారావు తదితరులు పాల్గొన్నారు.


01

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

క్లాసిఫైడ్ యాడ్స్

కేవలం

యాడ్ 100/-కే

' ఐదు రోజులకు '

'4 సెం.మీ 4 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి


# వీఆర్వోలు సర్వేయర్లు ఎక్కడ పని చేస్తున్నారో?



ఎంపీపీ కే ఆనందరావు ఆరోపణ



**వై రామవరం, పెన్ పవర్, జనవరి 20:** వై. రామవరం మండలం సచివాలయాలలో పనిచేస్తున్న విఆర్వోలు,సర్వేయర్లు ఎక్కడ పని చేస్తున్నారో తెలియని పరిస్థితి ఉందని ఎంపీపీ కే. ఆనందరావు మండల సర్వసభ్య సమావేశంలో ఆరోపించారు.

ఉమ్మడి వై.రామవరం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కే. ఆనందరావు అధ్యక్షతన మంగళవారం ఎంపీడీవో ఆఫీసులో నిర్వహించడం జరిగింది. పార్టీలకు అతీతంగా సభ్యులు సమస్యలపై ధ్వజమెత్తారు. రైతులకు పంటల సాగులో సకాలంలో ఎరువుల అందించకపోవడంతో అధిక ధరలకు కొనుగోలు చేయడం జరిగిందని ఎంపీపీ కే ఆనందరావు ధ్వజమెత్తారు. మండలంలో పలు పాఠశాలలకు భవనాలు లేవని అధికారులు దృష్టి సారించాలని అన్నారు. మండలంలో త్రాగునీటి సమస్య అధికంగా ఉందని, సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లింపులో తీవ్ర జాప్యం చేస్తున్నారని మస్తరు నమోదులో అవకతవకలు ఉన్నాయని ఎంపీటీసీ కరకా వెంకటరమణ ఆరోపించారు. వి బి జి రాంజీ పేరుతో ఉపాధి హామీ పథకం పేరు మార్చడం జరిగిందని దీనివల్ల ఉపాధిహామీ బట్వాడాలు ఆలస్యం అవుతుందని అప్పర్ పార్ట్ ఏపీవో స్వామి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయా శాఖల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమావేశం దృష్టికి తెచ్చారు. 2024 ఫిబ్రవరి నెల నుంచి ప్రభుత్వం నుంచి రావలసిన గౌరవ వేతనం నేటికీ అందలేదని ఇప్పించుటకు చర్యలు తీసుకోవాలని పలువురు ఎంపీటీసీలు ఎంపీడీవో కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు వలాల విశ్వమ్మ, జోగి రెడ్డి, ఎంపీటీసీలు, ఎంపీడీవో బాపన్న దొర, తహసిల్దార్ వేణుగోపాల్ పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్లో బిజెపి బలోపేతానికి పార్టీ కు క్యాడర్ కృషి

## తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 29**: జిల్లా బిజెపి పార్టీ ఆఫీస్ లో మంగళవారం జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసారు . ఈ సందర్భంగా ఆయన అధ్యక్షులు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియమితులైన నితిన్ నబీన్ కి తూర్పుగోదావరి జిల్లా తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. జనసంఘ పార్టీని స్థాపించిన శ్యామ ప్రసాద్ ముఖర్జీ నుంచి అనేకమంది జాతీయ అధ్యక్షులుగా పనిచేశారని, వారికి కుటుంబ సంబంధం ఉన్నవాళ్లు కాదని, భారతీయ జనతా పార్టీలో కష్టపడి పని చేసే వారు, దేశ ప్రయోజనాల కోసం ఆలోచన, అభివృద్ధి చెందాలని భావించే వారికి పార్టీ పట్టం కడతాదన్నారు. మరొకసారి నితిన్ నబీన్ నియామకం నిదర్శనమన్నారు . ఈ నియామక స్ఫూర్తిగా ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్లోనూ తూర్పుగోదావరి జిల్లాలో 2029 కల్లా ప్రతి గ్రామంలో పార్టీని మరింత బలోపేతం అయ్యేటట్లు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి బొమ్మలు దత్తు మాట్లాడుతూ, ఏ పార్టీలో లేని విధంగా దేశవ్యాప్తంగా రాబోయే ముప్పై సంవత్సరాలకు సరిపడే నాయకత్వాన్ని జాతీయ పార్టీ తయారు చేసుకుందన్నారు. దేశవ్యాప్తంగా ఎంతో మంది నాయకులు పోటీపడ్డారని, వారిలో మొదటి స్థానంలో నితిన్ రావడంతో వారిని అధ్యక్షుడు చేశారన్నారు. ప్రపంచంలో అతిపెద్ద పార్టీ భారతీయ జనతా పార్టీ సభ్యత్వంలోను, నిర్మాణంలోను నిలుస్తుందని, రానున్న రోజుల్లో పార్టీని బలోపేతం చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లోను, తూర్పుగోదావరి జిల్లాలోను , పార్టీని బలోపేతం చేయడానికి, అధికారంలోకి తీసుకురావడానికి నితిన్ విస్తృత పర్యటనలు చేయాలని, ఆయన నాయకత్వంలో పార్టీ క్యాడర్ కష్టించి పని చేస్తామని తెలియజేశారు, ఈ సమావేశంలో బిజెపి నాయకులు రేలంగి శ్రీదేవి ఎనుముల రంగబాబు, పొన్నాల లక్ష్మీ సంతోషి, కాలేపు సాయి ,కురగంటి సతీష్ వీర వీరాంజనేయులు, మరుకురతి కుమార్ యాదవ్ ,తగరం సురేష్ బాబు, ఈశ్వర్ ,బండి సత్యప్రసాద్ , నిల్లా ప్రసాద్ , నాగదేవి మీనాక్షి రెడ్డి ,కొల్లాపూర్ శీను బివి రామారావు ,నందివాడ సత్యనారాయణ ,తనుబుద్ధి భాస్కర్, కృష్ణమోహన్, వెంకట్, తంగేళ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక ,పర్యాటక శాఖ మాత్యులు కందుల దుర్గేష్ ని కలిసిన రాకా



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 20**

సాంస్కృతిక ,పర్యాటక శాఖ మాత్యులు కందుల దుర్గేష్ ని నిడదవోలు క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్స్ జి.వి .రమణ(రాకా ) కలిసారు. ఆయన తో పాటు ఐ .పోలవరం నుండి చెల్లుబోయిన గంగాదేవి, నిడదవోలు నుండి శ్రీమతి వెలిగల దుర్గా అనంతలక్ష్మి మంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసి నాటక అకాడమీ విషయాలు చర్చించారు. నాటక రంగాన్ని బలోపేతం చేసి నాటి నాటక వైభవాన్ని డైరెక్టర్లు మంచి ఆలోచనతో పునర్ వైభవం తీసుకురావాలని మంత్రి సూచించారు

# ఏపీ ఎన్జీ జీవో అసోసియేషన్ నగర నూతన కార్యవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 20**:ఏపీ ఎన్జీ జీవో అసోసియేషన్ రాజమహేంద్రవరం నగర యూనిట్ అధ్యక్షులు పిచ్చుక అనిల్ కుమార్ ఆధ్వర్యంలో, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ నగర యూనిట్ కార్యవర్గ సభ్యులను ఎమ్మెల్యే కి పరిచయం చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ నగర యూనిట్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన నగర యూనిట్ కార్యవర్గ సభ్యులందరికీ అభినందనలు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, ఉద్యోగుల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తమని తెలిపారు. భవిష్యత్తులో ఉద్యోగులకు సమస్యలు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగర యూనిట్ కార్యవర్గ సభ్యులు: అధ్యక్షులు : పిచ్చుక అనిల్ కుమార్ గుప్తా (మున్సిపల్ కార్పొరేషన్) కార్యదర్శి : రాచర్ల రాజేష్

(ట్రెజరీ డిపార్ట్మెంట్) సహాధ్యక్షుడు : సత్యమూర్తి (పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్)

కోశాధికారి : ప్రతాప్ (పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్) ఉపాధ్యక్షులు : చటర్జీ

(మెడికల్ డిపార్ట్మెంట్)

మహిళా ఉపాధ్యక్షురాలు : సత్యవతి

(మెడికల్ డిపార్ట్మెంట్)

ఆర్గనైజేషన్ సెక్రటరీ : వెంకటరమణ

(అగ్రికల్చర్ డిపార్ట్మెంట్)

సంయుక్త కార్యదర్శి : దడాల జగ్గారావు

(ప్లానింగ్ డిపార్ట్మెంట్)

సంయుక్త కార్యదర్శి : శ్రీనివాస్

(ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్)

మహిళా సంయుక్త కార్యదర్శి : సహన

(ట్రెజరీ డిపార్ట్మెంట్)

డీఈసీ సభ్యులు : మస్తాన్

(కో-ఆపరేటివ్ డిపార్ట్మెంట్)

బి.బుచ్చిబాబు , బి.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# నగరంలో ఈనెల 22న మోడల్ కెరీర్ సెంటర్లో జాబ్ మేళా

**జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 20**

తూర్పు గోదావరి జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాజమండ్రి అర్బన్ నియోజకవర్గంలోని మోడల్ కెరీర్ సెంటర్ ప్రాంగణంలో గురువారం ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి కె. హరీష్ చంద్ర ప్రసాద్ మంగళవారం తెలిపారు.ఈ మేళాలో షాడో ఫేక్స్ వెర్ హౌస్, ఆకాశం స్వాత్య ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ రామ్ ఫైనాన్స్, క్రిస్ ఫైనాన్సియల్ , శథర్న్ డ్రగ్స్ ఫార్మాసెటుకల్స్ కంపెనీలోని పలు రకాల పోస్టల భర్తీకొరకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

10, వ తరగతి,ఐ టీ ఐ, డిప్లొమా, నుండి ఏదైనా డిగ్రీ పూర్తిచేసిన, అనుభవం ఉన్న లేదా ఆశక్తి గల 19 నుండి 35 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అర్హులని వివరించారు. ఎంపికైన వారికి తక్షణమే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు.

ఆసక్తి గల అభ్యర్థులు ముందుగా లింక్ ద్వారా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయి, రెజ్యూమే, ఆధార్ సంబంధిత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలతో సిద్ధంగా మేళాకు హాజరుకావాలని సూచించారు.

మరిన్ని వివరాలకు 9533221189 నంబర్ను సంప్రదించవచ్చని జిల్లా ఉపాధి అధికారి హరీష్ చంద్ర ప్రసాద్ తెలిపారు.

# మారంపల్లి కి శాశ్వత రోడ్డు నిర్మిస్తాం: ఎమ్మెల్యే బొలిశెట్టి

మారంపల్లి రైల్వే గేటువద్ద రైల్వే పైవంతన, రైల్వే అండర్ పాస్ ల నిర్మాణానికి 'గతిశక్తి' పథకం మంజూరు.





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 20.** మారంపల్లి గ్రామానికి శాశ్వత రోడ్డు నిర్మిస్తామని,చిరకాలంగా ఉన్న ఈ సమస్యను పరిష్కరిస్తామని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. గూడెం మండలం మారంపల్లి రైల్వే గేటువద్ద రైల్వే పైవంతన,రైల్వే అండర్ పాస్ ల నిర్మాణానికి 'గతిశక్తి' పథకం ద్వారా అనుమతి మంజూరైన సందర్భంగా మంగళవారం రైల్వే ఉన్నతాధికారులతో కలిసి ఎమ్మెల్యే ఈ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారంపల్లి గ్రామం ఏర్పడినప్పటి నుంచి శాశ్వత రోడ్డు లేక ఈ గ్రామ ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ప్రస్తుతం రైల్వే శాఖ అనుమతితో రైల్వే పైవంతెన, రైల్వే అండర్ పాస్ ల నిర్మాణం త్వరలో పూర్తి అవుతుందని తెలిపారు. ఈ నిర్మాణాలు పూర్తయ్యే వరకు గ్రామస్తులు సహకరించాలని ఆయన కోరారు. చిన్న చిన్న ఇబ్బందులు ఉన్నప్పటికీ గ్రామాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని వ్యవహరించాలని ఆయన సూచించారు. ఆరు నెలల్లో పనులు పూర్తి చేసి గ్రామానికి శాశ్వత రోడ్డు సౌకర్యం కల్పిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ, తహసిల్దార్, ఎంపిడిఓ ప్రభుత్వ అధికారులతో పాటు అడపా ప్రసాద్, వాడపల్లి సుబ్బరాజు,తోట సూర్యనారాయణ, మిద్దె కనకారావు, చిట్టిబాబు, సత్తులు, గణేషు, ఒట్టు కోటి అబ్బో, మద్దిపాటి ధర్మేంద్ర, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నేర వృత్తి నరక కూపం లాంటిది. న్యాయమూర్తి వెంకట్రావు.



**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 20.** చట్టం దృష్టిలో అందరూ సమానమేనని తప్పు చేసిన ప్రతి ఒక్కరూ శిక్షించబడతారని కొవ్వూరు మొదటి ప్రత్యేక న్యాయస్థానం రెండవ తరగతి న్యాయమూర్తి బొనిగే వెంకట్రావు అన్నారు. ఇటీవల ఆయన కొవ్వు న్యాయస్థానం న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పార్దిండియా స్వచ్ఛంద సేవా సంస్థ గోపాలపురం శాఖ ఆధ్వర్యంలో వెంకట్రావును ఘనంగా సన్మానించారు. సంస్థ మండల శాఖ అధ్యక్షులు దొడ్డిగర్ల వెంకటేశు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వెంకట్రావు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ శాంతియుతంగా ఉంటూ ఆహ్లాదకరమైన జీవితాన్ని గడపాలన్నారు. ఒక్కసారి తప్పుచేసి న్యాయస్థానం మెట్లు ఎక్కితే అది జీవితాంతం మన మెడకు ఉరితాడు మాదిరిగానే ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ న్యాయబద్ధంగా నడుచుకుంటూ దుర్మార్గపు చర్యలకు దూరంగా ఉండాలని హితావు పలికారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయులు చింతలపూడి భాస్కరరావు, రేవుల గడ్డ రత్న భాస్కర్, స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ సూపర్వైజర్ ఎం కొండలరావు మాట్లాడుతూ మనిషి చదువు ద్వారా మాత్రమే అనుకున్న లక్ష్యాలను సాధించగలరన్నారు. దానికి ప్రత్యేక నిదర్శనం వెంకట్రావు అని తెలిపారు. బాల్యం నుండి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ చదువులలో రాణిస్తూ నేడు ఎంతో ఉన్నతమైన స్థితిలో ఉండడం ఆనందదాయకం అన్నారు. యువత ఇటువంటి వ్యక్తులను ఆదర్శంగా తీసుకొని చదువుల్లో రాణించాలని కోరారు. అలాగే సమాజ సేవలో భాగస్వాములు కావాలన్నారు. పార్దిండియా స్వచ్ఛంద సేవా సంస్థ సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఇంజమూరి సుబ్బారావు, గుమ్మడి నాగేశ్వరరావు, పాముల తిరుపతయ్య, దాసరి రవి, కొయ్య నాగరాజు, బాలకృష్ణ, ఆర్ఎం పి వైద్యులు శ్రీనివాస్, సరిపల్లి వెంకటేష్, దొడ్డి గర్ల వెంకటేష్ తదితరులు పాల్గొని న్యాయమూర్తి వెంకటరావును ఘనంగా సన్మానించారు.

# జనవాణీలో అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి, పెన్ పవర్, జనవరి 20** ; ప్రజా సమస్యల పరిష్కారమే నా ప్రధాన లక్ష్యం అని ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను చెప్పుకునే వేదికగా జనవాని కార్యక్రమం ఉపయోగపడుతుందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. మంగళవారం జీలుగుమిల్లి తహసిల్దార్ కార్యాలయం ముందు గ్రౌండ్లో జనవాణి కార్యక్రమం నిర్వహించారు. బర్రింకలపాడు గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల లో 50 లక్షలు రూపాయలతో నిర్మించే ప్రహరీ గోడకు శంకుస్థాపన చేశారు. 37వ జాతీయ రహదారి భద్రత మాతోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించి, ప్రతి ఒక్కరూ రహదారి నియమ నిబంధనలు పాటించాలని ఎమ్మెల్యే బాలరాజు సూచించారు. భూ సమస్యలు, పింఛన్లు, రేషన్, ఉపాధి హామీ, విద్యుత్, త్రాగునీరు, రహదారులు, గ్రహ నిర్మాణం తదితర అనేక సమస్యలపై వినతలు స్వీకరించారు. సంబంధిత శాఖల అధికారులను అక్కడికక్కడే ఆదేశిస్తూ ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే బాలరాజు సూచించారు. ప్రజలకు అన్యాయం జరగకుండా అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్, తహసిల్దారు ఉదయ్ భాస్కర్, ఎంపీడీవో వెంకటలక్ష్మి, జీలుగుమిల్లి సొసైటీ చైర్ పర్సన్ సరిపల్లి సత్యనారాయణ రాజు ,టిడిపి, జనసేన మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి, పసుపులేటి రాము, కూటమి నాయకులు సిరి శ్రీనివాస్, పదం వెంకటకృష్ణ ,కుంజా రమేష్, గూడపాటి అరుణ్, కోలా మధు, బండారు అనిల్, దావీదు, సాంబ, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా సంఘాలకు శిక్షణ తప్పనిసరి



**సీతానగరం, పెన్ పవర్, జనవరి 20:**సీతానగరం మండలంలోని స్థానిక స్త్రీ శక్తి భవనం మండల మహిళా సమాఖ్య నందు ఈ నారి మరియు కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ 288 మందికి విడతలు వారిగా 4 రోజులు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు సదరు శిక్షణా కార్యక్రమం మండల సమాఖ్య అధ్యక్షులు కందికట్ల అరుణ కుమారి గారి ఆధ్వర్యంలో ప్రారంభించారు. మండల సమాఖ్య ఏ పి యం సూరమ్మ మాట్లాడుతూ ఈ శిక్షణ యొక్క ప్రధాన ఉద్దేశ్యం పూర్తిగా వివరించి శిక్షణ ప్రారంభించారు. మండల టి ఓ టీ పర్సన్ వారు మాట్లాడుతూ ప్రతీ సంఘం సభ్యురాలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని మరియు పేద నిరు పేదలను గుర్తించి సంఘాలు ఏర్పాటు చేయాలని,సంఘాలకు తగు శిక్షణలు ఇచ్చి సంఘం కట్టుబాట్లు,పంచ సూత్రాలు, నాయకత్వ మార్పిడి,ఆర్థిక వనరులు అందచేయడం, రుణాలు అన్ని సభ్యులకు అందజేయాలని అదే విధంగా డిజిటల్ లిటరసీ మీద అవగాహన కల్పించాలని పొదుపు,అప్పులు మొదలగు అంశాలపై చర్చించారు.సంఘం సభ్యులు అందరు వ్యక్తిగత వివరాలు ఈ నారి దగ్గర ఉండాలని అన్నారు. మరియు కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ వారు సభ్యులు యొక్క జీవనోపాదులు చేసేవారిని గుర్తించి తగు అవగాహన కల్పించాలని మరియు మరియు కొత్త జీవనోపాధులు గుర్తించి రుణాలు అందించి ఆర్థికంగా మరింత బలపడే విధంగా చేయాలని అన్నారు. సంఘం అన్ని వివరాలు మన డబ్బులు మన లెక్కలు యాప్ ద్వారా అన్ని వివరాలు సంఘం సభ్యులు అందరికి తెలిసే విధంగా సభ్యులకు యాప్ ఇన్స్టాల్ చేయించాలి.అవగాహన కల్పించాలని చెప్పారు. సమావేశం రోజున పుస్తక నిర్వహణ జరగాలని మరియు ఆర్థిక లావాదేవీలు నిర్వహించాలని చెప్పారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ కో ఆర్డినేటర్ హరిబాబు, దార లక్ష్మి,వెంకటలక్ష్మి మరియు ఈ నారి మరియు కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నియమాలను పాటించాలి : జిల్లా ఎస్పీ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 20:**ప్రజలకు భద్రత, భరోసా కల్పిస్తూ రాత్రి గస్తీని మరింత కట్టుదిట్టం చేసి నేరాలు జరగకుండా కట్టడి చేస్తూ, నేషనల్ హై వే పై రోడ్డు ప్రమాదాలు జరగకుండా "డ్రైవర్స్ కి పేస్ వాష్ అండ్ గో" కార్యక్రమాన్ని తూర్పు గోదావరి జిల్లా పోలీసులు నిర్వహిస్తున్నారు.

తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల ప్రకారం జిల్లా లోని వివిధ పోలీస్ స్టేషన్స్ పరిది లో రాత్రి గస్తీని మరింత కట్టుదిట్టం చేసేందుకు ప్రత్యేకంగా పోలీసు బృందాలను, పోలీసు వాహనాలను ఏర్పాటు చేసారు. ముమ్మరంగా వాహనాల తనిఖీలు, రహదారి ప్రమాదాల నివారణ కొరకు డ్రంక్ అండ్ డ్రైవ్ రాత్రి పూట హైవే పై ప్రయాణించే వాహనదారులకు ఫేస్ వాష్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రత పై ప్రజలకు అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షిత మైన ప్రయాణాలు చేయాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు.

అతి వేగం, నిర్లక్ష్యం ప్రాణాలకు ప్రమాదకరమని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# ఘనం గా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం.

వాసవి జాగృతి ఇంటర్నేషనల్- తాడేపల్లిగూడెం క్లబ్ వారిచే, పులిహోర ప్రసాదం వితరణ.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 20.** ఆర్యవైశ్యుల కులదేవత, అయినటువంటి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా, శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో వాసవి మాతకు 108 వెండి కలశంలతో విశిష్ట అభిషేకములు, అనేక పూజా కార్యక్రమంలు శ్రీ ఆర్యవైశ్య సంఘం వారిచే ఘనంగా నిర్వహించారు.

అదేవిధంగా వాసవి జాగృతి ఇంటర్నేషనల్- తాడేపల్లిగూడెం క్లబ్ వారిచే,స్థానిక తాలూకా ఆఫీస్ సెంటర్లో గల అన్నా క్యాంటీన్ ప్రాంగణంలో పులిహోర ప్రసాదం వితరణ జరిగినది.

ఈ కార్యక్రమంలో వాసవి జాగృతి క్లబ్ అధ్యక్షులు ఏ ఎన్ విజెఐ ఫౌండర్ మెంబర్ మండ పవన్, కార్యదర్శి ఏ ఎన్ మద్దుల కృష్ణమోహన్, కోశాధికారి ఏ ఎన్. మండ జ్ఞానేశ్ తదితరులు పాల్గొని సహకరించారు.

# సచివాలయ సిబ్బంది విధులకు గైర్హాజరు

- రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ ఆకస్మిక తనిఖీ లో బట్టబయలు
- బాధ్యతారాహిత్యంపై చర్యలు తప్పవు సోళ్ల బొజ్జి రెడ్డి



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ ,జనవరి 20 :** పోలవరం జిల్లా రంపచోడవరం మండలంలోని భూసిగూడెం పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ సచివాలయ కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందించాలనే లక్ష్యంతో భూసిగూడెం, మాడిసార్ల, వాడపల్లి పంచాయతీలను కలుపుతూ ఈ సచివాలయాన్ని ఏర్పాటు చేశారు. అయితే సచివాలయ సిబ్బంది విధులను సక్రమంగా నిర్వర్తించడం లేదని, మూడు పంచాయతీలకు చెందిన ప్రజలు చైర్మన్ కి ఫిర్యాదు చేయడంతో ఆయన స్వయంగా కార్యాలయాన్ని పరిశీలించారు.తనిఖీ సమయంలో కార్యాలయ పని వేళల్లో సచివాలయ సిబ్బంది ఎవరూ హాజరు కాకపోవడం చైర్మన్ గమనించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు అందుబాటులో లేకపోవడంపై ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.అనంతరం హాజరు రిజిస్టర్‌ను పరిశీలించిన చైర్మన్ , సంబంధిత అధికారులు ఎలాంటి సెలవు నమోదు చేయకుండానే విధులకు గైర్హాజరైనట్లు నిర్ధారించారు. ఇది ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగించే అంశమని ఆయన వ్యాఖ్యానించారు.ఈ ఘటనపై స్పందించిన రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన సచివాలయ అధికారులపై తగిన క్రమశిక్షణ చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఆయన ఆదేశించారు.





**పెన్ పవర్, ఉంగుటూరు జనవరి 20**

నారాయణపురం భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో త్రయోదశి వార్షికోత్సవం బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం స్వామివారి కల్యాణోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు.

జాతీయ రహదారి పక్కన వేంచేసి ఉన్న ఈ ఆలయంలో ఈ నెల 19వ తేదీ నుంచి 25వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా నిర్వహించిన స్వామివారి కల్యాణోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో ఉంగుటూరు శాసన సభ్యులు ధర్మరాజు సోదరుడు భీమరాజు, ఉంగుటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కరేటి జ్యోతి అయ్యప్ప, నారాయణపురం సర్పంచ్ దిడ్ల అలకనంద శ్రీను పాల్గొన్నారు.

అలాగే కల్యాణ క్రతువు నిర్వహించిన దంపతులు అనిల్ కుమార్, బొమ్మిడి రామారావు, బొమ్మిడి తవితినాయుడు, పీవీ సత్యనారాయణ, చింతాడ భీమేశ్వరరావు తో పాటు పలువురు యువకులు కూడా కల్యాణ క్రతువులో పాల్గొన్నారు.

# ఆత్మ నిర్బర్ భారత్ దిశగా ఏపీ నిట్ లో ఈ.ఎస్.డి.పి - ర్యాంపు






ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్ ఎన్.వి.రమణారావు

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 20.** సాంకేతిక పరిజ్ఞానానికి, నైపుణ్యాలను జోడిస్తే ఎన్నో అద్భుతాలను సృష్టించవచ్చని ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణారావు సూచించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) 20లో రోజులపాటు నిర్వహించనున్న ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (ఈ.ఎస్.డి.పి) వర్క్‌షాప్, అండర్ ర్యాంపు కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ప్రపంచ బ్యాంకు మద్దతుతో ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ (మంగళగిరి), విశాఖపట్నంలోని ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్, ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వ సొసైటీ సహకారంతో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణారావు ఆన్లైన్ ద్వారా మాట్లాడుతూ ఆత్మ నిర్భర్ భారత్ సాధనలో యువత పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ లు విద్యార్థుల్లో ఇన్నోవేషన్, స్టార్టప్, స్వయం ఉపాధి దృక్పథాన్ని పెంపొందించే ముఖ్యమైన వేదికలని చెప్పారు. ప్రస్తుత వ్యవస్థలో ఉన్న లోపాలను గుర్తించి వాటిని పూరించే దిశగా విద్యార్థులు అడుగులు వేయాలని సూచించారు. విద్యార్థులు తమ భవిష్యత్తును, కెరీర్ ను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడానికి ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. తమ విద్యా సంస్థలో ఇప్పటి వరకు 83 ఇనిస్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ కార్యక్రమాలు నిర్వహించామని, 35 ఎంఓయులు కుదుర్చుకున్నామని, ఈ విద్యా సంవత్సరంలో రీసెర్చ్, కన్సల్టెన్సీ ద్వారా 10 స్టార్టప్ లను ప్రోత్సహించామని తెలిపారు. ఇది ఎన్ఐటి ఆంధ్రప్రదేశ్ లో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఇన్నోవేషన్ రంగాల్లో జరుగుతున్న పురోగతికి నిదర్శనమని వివరించారు. ఏపీ నిట్ డీన్ రెసెర్చ్, కన్సల్టెన్సీ, ప్రోగ్రామ్ కన్వీనర్ డాక్టర్ జి.రవి కిరణ్ శాస్త్రి మాట్లాడుతూ దేశీయ పరిజ్ఞానం, స్వదేశీ సాంకేతికతలు, బ్రహ్మోస్ వంటి కీలక ప్రాజెక్టుల ఉదాహరణలను ప్రస్తావిస్తూ విద్యార్థులు పరిశోధన, ఆవిష్కరణల ద్వారా దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి పరిశ్రమలను ఏర్పాటుచేసే స్థాయికి ఎదగాలని, స్టార్టప్ ల ఏర్పాటుకు కావాల్సిందల్లా సృజనశీలతేనని వివరించారు. ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్ ట్రైనింగ్ హెడ్, ఈ-ఎస్.డి.పి -ఆర్ఏఎంపి నోడల్ ఆఫీసర్ కే.మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ పాత్ర, ప్రభుత్వ మద్దతు పథకాలు, విద్యార్థులకు లభించే అవకాశాలు గురించి వివరించారు. ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలు చదివేందుకు ఎక్కువ సమయాన్ని కేటాయిస్తే ఆలోచనా విధానం మెరుగుపడుతుందని, తద్వారా బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని వివరించారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్లు, ఆచార్యులు డాక్టర్ కార్తికేయ శర్మ, డాక్టర్ శ్రీ ఫణీకృష్ణ కర్రి మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ ల ఏర్పాటుకు అవసరమైన పారిశ్రామిక, వ్యాపార కార్యకలాపాలకు సంబంధించిన వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించటంతో పాటు వారి ప్రతిభను పెంపొందించుకోవడానికి ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోపడతాయని తెలిపారు. ఈ 20 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్న విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేస్తామని వివరించారు. ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ సంతోష్ కుమార్, డాక్టర్ పి.శంకర్,
డాక్టర్ రాజేశ్వర రెడ్డి, డాక్టర్ నరసింహారావు, డాక్టర్ తపస్, డాక్టర్ రాముడుతోపాటు ఏపీ నిట్, శశి, వాసవి ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు.

ఆరోగ్యమైన జీవితంకై ప్రతి రోజు వాకింగ్ చేయాలి లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు.






**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 20.** స్థానిక ఆర్ అండ్ బి గ్రౌండ్స్ లో వాకర్స్ ఇంటర్నే షనల్ సంస్థ పౌండర్ సుంకరి అల్వర్ దాస్ జయంతి సందర్భంగా
సమావేశం జరిగింది. ఆర్ అండ్ బి వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు చేసుకున్నారు. గౌరవ అధ్యక్షులు గా వాకర్స్ క్లబ్ పూర్వపు అధ్యక్షులు పేరిచర్ల ఫౌండేషన్ చైర్మన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు, అధ్యక్షులు గా మానేపల్లి కిరణ్ కుమార్ కార్యదర్శి గా యర్రా ఆంజనేయ స్వామి, ట్రెజరర్ గా సుబ్బారావు గుప్తా, జాలీ వాకర్ గా కంచర్ల లక్ష్మి నరసింహ, వైస్ ప్రసిడెంట్స్ గా దంగేటి ముఖర్జీ, గాజుల మురళీ కృష్ణ, జాయింట్ సెక్రెటరీ గా ఎమ్ బాబురావు
ఈ సి మెంబర్స్ గ్రంధి అపర్ణ ప్రసాద్, కొల్లా నాగ సురేష్, రాజా త్రినాధ్, జెడిఐ ఈశ్వర్. మరి కొంత మంది తో కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా పౌండర్ అల్వర్ దాస్ జయంతి సందర్బంగా ఆయన చిత్రపఠం కు పూలతో నివాళులు అర్పించారు లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ సుంకరి అల్వర్ దాస్ వాకర్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు. సమాజ సేవలో ఆయనకు ఉన్న అనుభవంతో, ప్రజలందరినీ ఆరోగ్యంగా ఉంచడానికి నడకను ప్రోత్సహించే లక్ష్యంతో వాకర్స్ క్లబ్స్ ప్రారంభించారని
ప్రపంచవ్యాప్తంగా ఉన్న వాకర్స్ క్లబ్స్ ను అనుసంధానం చేసి, ఆరోగ్య సమస్యలను నివారించడానికి పౌరులను నడక వైపు ప్రోత్సహించారని అన్నారు. అందరూ తమ ఆరోగ్యం కోసం నడక యోగ వంటివి విధిగా చేయాలి అని నూతన కమిటీ కి పేరిచర్ల ఫౌండేషన్ తరుపున డైమండ్స్ లయన్స్ క్లబ్ తరుపున సహకారం అందిస్తానన్నారు అలానే 2026 సంవత్సరశీ లో 12 మధుమేహ నిర్ధారణ పరీక్షలు శిబిరాలు పేరిచర్ల ఫౌండేషన్ తరుపున అందిస్తానన్నారు. నూతన అధ్యక్షులు మానేపల్లి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆర్ అండ్ బి గ్రౌండ్స్ లో పేరిచర్ల మురళీ కృష్ణంరాజు అధ్యక్షులు గా 2020 లో ఏర్పాటు కాబడిన వాకర్స్ అసోసియేషన్ అనేక సేవా కార్యక్రమం లు నిర్వహిస్తుంది అని నూతన కమిటీ అందరూ ఇలానే ఐఖ్యత గా ఉంటూ సేవా కార్యక్రమంలు చేబడదాం అని అసోసియేషన్ తరుపున అల్వర్ దాస్ సేవలు గుర్తు చేసుకుంటూ నివాళులు అర్పిద్దాం అన్నారు. ఈ కార్యక్రమం లో దాసరి వెంకటేశ్వరరావు, యెలిశెట్టి ప్రసాద్,విశ్వనాధం,కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు




# వైసిపి నియోజకవర్గ ఇంచార్జి వడ్డి రఘురామ్ నివాసం వద్ద జనసందోహం.





పెద్దఎత్తున వడ్డి రఘురామ్ ని కలిసిన నియోజకవర్గ వైసీపీ కార్యకర్తలు.

**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. జనవరి 20.** తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇంచార్జిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన వడ్డి రఘురామ్ నాయుడు ని మర్యాద పూర్వకంగా కలిసేందుకు పెద్దఎత్తున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వడ్డి రఘురామ్ నివాసానికి చేరుకున్నారు. తాడేపల్లిగూడెం మండలం పడాల, కుంచనపల్లి, ఉప్పరగూడెం తదితర గ్రామాల నుండి వడ్డి రఘురామ్ నాయుడు ని మర్యాద పూర్వకంగా కలిసారు. నియోజకవర్గ ఇంచార్జి గా భాద్యతలు పొందడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పూర్తి మద్దతు తమకు ఉంటుందని పార్టీ కోసం, పార్టీ బలోపేతం కోసం పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా వడ్డి రఘురామ్ నాయుడు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మళ్ళీ తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయలన్నారు. ప్రతి ఒక్క కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందన్నారు. ఎవరికి ఎటువంటి సమస్య వచ్చినా తన వద్దకు నేరుగా రావొచ్చని ప్రతి ఒక్కరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విప్పర్తి దైవ వరప్రసాద్, ఆనంద రావు, నవీన్, చిన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పొ. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేషనల్ రోడ్డు సేఫ్టీ, అవగాహన, ఉచిత మెగా వైద్య శిబిరం





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 20.** పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో నేషనల్ రోడ్డు సేఫ్టీ అండ్ అవేర్నెస్ ప్రోగ్రాం సందర్భంగా ఉంగుటూరు టోల్ ప్లాజా వద్ద ఈరోజు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించరు. ఈ శిబిరం నందు ఆంధ్ర హాస్పిటల్ విజయవాడ వారిచే డాక్టర్ వై రమేష్ గుండె లివర్ కిడ్నీ శ్వాసకోశ వ్యాధులపై ఉచిత స్కానింగ్ పరీక్షలు నిర్వహించడం టుడి ఎకో పరీక్షలు నిర్వహించి అవసరం అయిన వారిని మెరుగైన చికిత్స కోసం విజయవాడ పంపించడం జరిగింది డాక్టర్ అగర్వాల్ కంటి హాస్పిటల్ తాడేపల్లిగూడెం నుండి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలకు హాస్పటల్ కు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర యాక్షన్ కమిటీ చైర్మన్ ఎస్ కోటేశ్వరరావు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తెలుగుదేశం రాష్ట్ర నాయకులు ఎస్ కే బాజీ ,సభ్యులు పవన్ కుమార్ శివ ప్రియాంక రోజా జగదీష్ నాగూర్ వల్లి సాయి ప్రసన్న పాల్గొనగా ఈసీ పురంలో సుమారు 150 మందిని ఉచితంగా పరీక్షించడం నిర్వహించరు.

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన....



**అడ్డతీగల, పెన్ పవర్, జనవరి20:** అడ్డతీగల స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం హాస్పిటల్ కౌన్సిలర్ వాసు ఆధ్వర్యంలో జరిగింది.

మంగళవారం వారపు సంత కావడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి అనేకమంది ప్రజలు వచ్చి, ఎవరికైతే అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారో వారు స్థానిక హాస్పిటల్లో చూపించుకునే కార్యక్రమంలో భాగంగా, ప్రస్తుతం సీజనల్ గా ఉన్నటువంటి దగ్గు, జలుబు,తలనొప్పి, జ్వరం, అలాగే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటివి ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఉన్నాయి, ఇలాంటి వ్యాధులు పట్ల ప్రజలు అవగాహనా అవసరం అని తెలిపారు. అలాగే సంతకు వచ్చినవారు తగిన ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించాలని అన్నారు. అలాగే కౌన్సిలర్ వాసు మాట్లాడుతూ మద్యపానానికి,డ్రగ్స్ కి, ధూమపానానికి ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి వారంలో మంగళవారం ఒకరోజు కంటి వైద్యాసేవలు, పారామెడికల్ ఆప్తాలామిక్ ఆఫీసర్ ఎ. యేసుపాదం అందుబాటులో ఉంటారని, ఈ అవకాశం చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో హాస్పిటల్ సిబ్బంది ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# 18ఏళ్ళ తర్వాత మహిళకు విముక్తి కల్పించి ఇండియాకి రప్పించిన ఎమ్మెల్యే బొలిశెట్టి.



★ ఇండియాకి రప్పించినందుకు కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబం.

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 20.**తాడేపల్లిగూడెం మండలం కొండ్రుప్రోలు గ్రామానికి చెందిన ఉప్పు వెంకటరమణ అనే మహిళ జీవనోపాధి నిమిత్తం మలేషియా కి వెళ్ళింది, మహిళ పనిచేస్తున్న ఇంటిలో చిత్రహింసలు గురి చేస్తున్నారని ఇండియాకే వెళ్లిపోతానని తెలపడంతో, యజమాని పాస్పోర్ట్ తీసేసి నిర్బంధించి ఇండియాకు రానివ్వకుండా చిత్రహింసలకు గురి చేశారు, దింతో 18 ఏళ్లగా మలేషియాలోనే తినడానికి తిండి లేక ఉండడానికి గూడు లేక బిక్కుబిక్కుమంటూ గడప వలసిన పరిస్థితి వచ్చిందంటూ ఆమె తెలిపింది, తన కొడుకులకు కుటుంబ సభ్యులకు తెలిపిన ఇండియాకి రప్పించలేని పరిస్థితి ఏర్పడింది. ఇదే విషయాన్ని తాడేపల్లి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసు వద్దకు తీసుకువెళ్లగా, మలేషియాలోనే ఉన్న జనసేన నాయకులు తో మాట్లాడి ఉప్పు వెంకటరమణను ఇండియాకి రప్పించే ఏర్పాట్లు చేయాలని కోరారు. అందుకు అయ్యే ఖర్చు కూడా తానే సొంతంగా ఇస్తానని వారికి తెలిపారు. ఇండియన్ అంబాసితో మాట్లాడి ఆ మహిళను ఇండియాకి రప్పించేలా చట్టపరమైన సమస్యలను క్లియర్ చేసి ఆమెను ఇండియకు పంపించారు. ఇండియా చేరుకున్న ఉప్పు వెంకటరమణ సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఉన్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసులు కలిసి ఇండియాకి రప్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మీ రుణం తీర్చుకోలేనని నా కుటుంబానికి దగ్గర చేర్చినందుకు మీకు రుణపడి ఉంటానని ఉప్పు వెంకటరమణ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ వద్ద భావోద్వేగానికి గురయ్యారు. కుటుంబంలో ఎలాంటి అవసరం ఉన్న తనను కలవచ్చని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసు కుటుంబానికి భరోసా ఇచ్చారు.

## రైతులకు “శాస్త్రీయ తేనెటీగల పెంపకంపై నైపుణ్య శిక్షణ





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 20.**డా. వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె), వెంకటరామన్నగూడెం లో మంగళవారం రైతులకు ఉపయోగపడే విధంగా “శాస్త్రీయ తేనెటీగల పెంపకంపై నైపుణ్య శిక్షణ కార్యక్రమం“ ఘనంగా ప్రారంభించబడింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గంగాధర్ రావు సహాయ వ్యవసాయ సంచాలకులు, హాజరై మాట్లాడుతూ, తేనెటీగల పెంపకం ద్వారా తేనె, మైనం, రాయల్ జెల్లీ వంటి ఉత్పత్తులు పొందడమే కాకుండా పంటలలో పరాగసంపర్కం మెరుగుపడి దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. ముఖ్యంగా ఉద్యాన పంటలు, నూనెగింజలు, పప్పుదినుసులు, కూరగాయ పంటలలో తేనెటీగల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కెవికె సీనియర్ సైంటిస్ట్ & హెడ్, డా. పి. విజయలక్ష్మి మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందగలిగే వ్యవసాయ అనుబంధ రంగం తేనెటీగల పెంపకమని తెలిపారు. రైతులు శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని స్వతంత్రం గా ఎదగాలని ఆకాంక్షించారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో డా. ఎన్. ఇమ్మాన్యూయల్, ప్రొఫెసర్ ఉద్యాన కళాశాల, వెంకటరామన్నగూడెం విచ్చేశారు మరియు తేనెటీగల పెంపకశీ పై పరిచయం, వ్యవసాయం, ఉద్యాన పంటల్లో తేనెటీగల ప్రాముఖ్యత, వివిధ మార్కెటింగ్ అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమం ద్వారా తేనెటీగల పెంపకాన్ని అనుబంధ ఉపాధిగా స్వీకరించి రైతులు తమ ఆదాయాన్ని పెంచుకోవచ్చని తద్వారా స్వయం ఉపాధి దిశగా ముందడుగు వేయడంతో పాటు, వ్యవసాయ ఉత్పాదకత పెంపొందించుకోవడానికి దోహదపడుతుందని కేవికే శాస్త్రవేత్తలు వివరించారు. కార్యక్రమం లో శాస్త్రవేత్తలు డా. దేవి వర ప్రసాద్ రెడ్డి,డా రేఖ,డా అర్చన మరియు సిబ్బంది పాల్గొన్నారు.ది

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

★ 108 వెండి కలశాలతో పంచామృతాలు, పళ్ళరసాలు, సుగంధ ద్రవ్యాలతో విశేష పూజలు





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 20.**తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్ లో ఉన్న వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రం లో శ్రీ ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవం సందర్భంగా అమ్మవారికి పంచామృతాలు ,పళ్ళరసాలు మరియు సుగంధ ద్రవ్యాలతో 108 వెండి కలశాలతో పేరూరి కాశీ కుమారుడు వెంకట సత్యనారాయణ దంపతులు ఇంకా ఆర్యవైశ్య మహిళలు చేత మన వాసవి మాతకు అభిషేకం నిర్వహించరు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ పెనుగొండ శ్రీనివాసరావు ఆలయ సెక్రెటరీ ఆలపాటి సత్యనారాయణ దంపతులు, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ ఆలయ సెక్రటరీ ఆలపాటి కృష్ణ కుమార్ దంపతులు, సెక్రటరీ ముత్తా శ్రీధర్ గుప్తా ,ట్రెజర్ పులవర్తి ప్రశాంత్, జోన్ చైర్మన్ పసుమర్తి అనిల్, ఆర్యవైశ్య సంఘ పెద్దలు వాసవి క్లబ్ డైరెక్టర్స్ మెంబర్స్ ఫుడ్ కమిటీ మెంబర్స్ ఆర్యవైశ్య మహిళలు వాసవి వనిత క్లబ్ ప్రపంచ ఆర్యవైశ్య మహిళా సంఘం అందరూ తదితరులు పాల్గొన్నారు. వచ్చిన మహిళలు అందరి చేత లలితా సహస్రనామ పారాయణము కుంకుమ పూజ నిర్వహించారు.

వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో వచ్చిన భక్తులందరికీ పులిహార, కేసరి ప్రసాదం పంచిపెట్టడం. అలాగే వచ్చిన మహిళలందరికీ ఆర్యవైశ్య సంఘం పెద్దలు జాకెట్టు ముక్క పసుపు కుంకు పంచిపెట్టడంచేశారు.

# నిబంధనల మేరకు భవన నిర్మాణాలు చేపట్టాలి



కమిషనర్ రాహుల్ మీనా

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జనవరి 20:**నగరంలో నూతనంగా నిర్మాణం చేసే బహుళ అంతస్తు భవనాలు తగిన డ్రైనేజి సిస్టం ఏర్పాటుతో నిబంధనల మేరకు నిర్మాణాలు చేపట్టాలని కమిషనర్ రాహుల్ మీనా స్పష్టం చేశారు. మంగళవారం టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఆయన పర్యటించారు. దానవాయిపేట, కోరుకొండ రోడ్డులో పలు భవనాల ప్లాన్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో జరిగే భవన నిర్మాణాలకు నగరపాలక సంస్థ నుంచి అనుమతులు తప్పనిసరన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు మాత్రమే నగరంలో బహుళ అంతస్తు భవనాల నిర్మాణాలు జరగాలని, నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. భవనాల నిర్మాణ దశలోనే వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు నిరంతరం పరిశీలిస్తూ, నిబంధనల మేరకు నిర్మాణాలు చేపట్టకుంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి నోటీసులు జారీ చేయాలన్నారు. అక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం 2025 అవకాశాన్ని వినియోగించుకోవాలని, లేనిపక్షంలో నిబంధనలు ప్రకారం ఆయా భవనాలను కూల్చివేయడం తప్పదని కమిషనర్ తెలియజేశారు. అనంతరం పలు వీధులలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ఆయన వెంట సిటీ ప్లానర్ జి.వి.ఎస్.ఎన్.మూర్తి, ఏసీపీ శ్రీనివాసరావు, ఇతర టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఉన్నారు.

## నేటి లోగా శాఖల వారీ తుది పనుల జాబితా, అంచనాలు అందించాలి





**గోదావరి పుష్కరాల సన్నాహక సమీక్షలో ఇంచార్జి జిల్లా కలెక్టర్, కమిషనర్**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ జనవరి 20:**గోదావరి పుష్కరాలు2027 నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సమక్షంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశాన్ని దృష్టిలో పెట్టుకుని బుధ వారం లోగా అన్ని శాఖల వారీగా చేపట్టాల్సిన పనుల జాబితా, అంచనాలకు తుది రూపం దిద్దాల్సిన అవసరం ఉందని ఇంచార్జి జిల్లా కలెక్టర్ , జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, కమిషనర్ రాహుల్ మీనా లు పేర్కొన్నారు. పుష్కరాల నిర్వహణకు అవసరమైన బడ్జెట్లో తగిన కేటాయింపులు జరగాలంటే, అందుకు అనుగుణంగా ప్రతిపాదనలు స్పష్టంగా, సమగ్రంగా సిద్ధం చేయాలని అధికా రులను ఆదేశించారు. గోదావరి పుష్కరాల సన్నాహక ఏర్పాట్లపై నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై. మేఘా స్వరూప్, కమిషనర్ రాహుల్ మీనా సంయుక్తంగా అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మాట్లాడుతూ, గత పుష్కరాల అనుభవాలను పరిగణలోకి తీసుకుని ఈసారి ముందుగానే సమగ్ర ప్రణాళిక రూపొందించు కోవాలని సూచించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులు, తాగునీరు, పారిశుధ్యం, వైద్య సేవలు, రవాణా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

ఘాట్ల వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉండే నేపథ్యంలో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర సేవల సమన్వయం పటిష్టంగా ఉండాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించగలమని స్పష్టం చేశారు.

కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్ష సమావేశానికి ముందే శాఖల వారీగా ప్రతిపాదనలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. కొన్ని శాఖల నుంచి అంచనాలు ఇంకా సిద్ధం కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, రాష్ట్ర స్థాయి హెచ్ఓడీలతో ముందుగానే సంప్రదింపులు జరిపి ప్రతిపాదనలను ఖరారు చేయించుకోవాలన్నారు.

గత పుష్కరాల కంటే ఈసారి భక్తుల సంఖ్య రెట్టింపు స్థాయిలో ఉండొచ్చని అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని కమిషనర్ తెలిపారు. ఘాట్ల వద్ద విధులు నిర్వహించే సిబ్బందికి సమీప ప్రాంతాల్లో వసతి సౌకర్యాలు కల్పించనున్నట్లు శాఖల వారీగా విధుల్లో పాల్గొనే సిబ్బంది వివరాలను అందజేయాలన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఘాట్ల సమీపంలో టెంట్ సిటీల ఏర్పాటుకు స్థలాలను గుర్తించాలని టూరిజం శాఖ అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో ఆర్డీఓ ఆర్. కృష్ణ నాయక్, కొవ్వూరు ఆర్డీఓ రాణి సుస్మిత, అడిషనల్ ఎస్పీ ఎల్. చెంచురెడ్డి, అడిషనల్ కమిషనర్ పి.వి. రామ లింగేశ్వర్, ఎస్ఈ (ఏపీ ఎపిడిసిఎల్) కె. తిలక్ కుమార్, ఇరిగేషన్ ఎస్ఈ కూరెళ్ళ గోపినాథ్, జిల్లా టూరిజం అధికారి పి. వెంకట చలం, ఇతర సమన్వయ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## వాహనాలు నడిపేవారు రహదారి భద్రత నియమాలు పాటించాలి. ఆర్టిఓ సురేంద్ర నాయక్.

★ ఆటో ఓనర్స్, డ్రైవర్స్ కి వాహనాదారులకు అవగాహన.






**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 20.**జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాలు భాగం గా

తాడేపల్లిగూడెం రవాణా కార్యాలయంలో పరిధి లో ఉన్న వాహనాలు నడిపే వారికి ప్రతి ఒక్కరికీ రవాణా భద్రత నియమాలను పాటించాలి. మోటార్ వేవికల్ ఇన్స్పెక్టర్, యూనిట్ కార్యలయం లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సిబ్బంది తో కలిసి ఆటో ఓనర్స్ డ్రైవర్స్ కు వాహనాదారులకు అవగాహనా కల్పించారు. తగిన సూచనాలు తెలియజేసారు. పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ ,రవాణా శాఖ అధికారి వారి ఆదేశాలతో 37వ జాతీయ రహదారి భద్రత మాస. ఉత్సవాలు 1.01.2026 నుండి 31.01.2026 జరుగుతున్నాయి అని అన్నారు. ఈ సందర్భంగా వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదు అని డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడపరాదు అని తెలిపారు. లైట్ మోటార్ వైవికల్ నడుపు వాహనదారులు సీట్ బైల్ట్ లేకుండా డ్రైవింగ్ చేయడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ ప్రమాదలు కొని తెచ్చుకోవద్దని తెలియజేసారు. నిబంధనలు పాటించని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు చిన్న పిల్లలు 18 సంవత్సరాల వయస్సు దాటినా పిల్లలకు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులకు మోటార్ వైవికల్ ఇన్స్పెక్టర్ నాయక్ సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# కన్యక పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మద్దిపాటి



**గోపాలపురం పెన్ పవర్ జనవరి 20 :**నియోజకవర్గంలోని ద్వారకా తిరుమలలో కొలువైయున్న శ్రీ కన్యక పరమేశ్వరి అమ్మవారిని శాసనసభ్యులు వెంకటరాజు మంగళవారం దర్శించుకున్నారు. అంతేకాక రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆలయం వద్ద అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో, వేదమంత్రాలు ఉచ్చరణ మధ్య ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు సుఖశాంతులు ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. అలాగే రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని కూటమి పాలనలో దినదిన అభివృద్ధి సాధించాలని కోరుకున్నారు. ప్రజలందరిపై అమ్మవారి కృపాకటాక్షాలు, అమ్మవారి చల్లని చూపులు భక్తులపై ఉండాలని కోరుకున్నారు. ఆయన వెంట ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు,నాయకుల, భక్తులు పాల్గొన్నారు.

# కొండాలమ్మ ఆశీస్సులతో గ్రామాన్ని అభివృద్ధి చెందాలి.



✷ జగన్నాథపురం కొండాలమ్మ తల్లి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. జనవరి 20.**కొండాలమ్మ తల్లి ఆశీస్సులతో జగన్నాథపురం అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ భోగ భాగ్యాలతో వర్ధిల్లాలని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వవిప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆకాంక్షించారు. గూడెం మండలం, జగన్నాథపురం గ్రామంలో కొండాలమ్మ తల్లి ఉత్సవాలలో మంగళవారం ఎమ్మెల్యే పాల్గొన్నారు.కొండలమ్మ తల్లి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమం లోపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వీకుల నుంచి వారసత్వంగా వస్తున్న సంప్రదాయాలను ఇలాంటి ఉత్సవాలద్వారా పరిరక్షించుకోవాలని అన్నారు. ఈ ఉత్సవాల్లో ప్రజలందరూ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సాల్మన్ రాజు, సతీషు, రాజు, గూడవల్లి శ్రీనివాసు, గ్రామస్తులతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు



## అడ్డతీగల అటవీ క్షేత్రాధికారి సస్పెండ్...

**అడ్డతీగల, పెన్ పవర్, జనవరి 20:** గత కొద్ది రోజులుగా అడ్డతీగల అటవీ క్షేత్ర అధికారి షహేన్షా పై వచ్చిన ఆరోపణలు నిజమని తేలడంతో, ఆయనను విధులనుండి తొలగిస్తున్నట్లు ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు మంగళవారం సాయంత్రం వెలుపడ్డాయని సమాచారం . అయితే ప్రస్తుత క్షేత్రాధికారిని వివరణ కోరగా అడ్డతీగల క్షేత్రాధికారిగా ఫోక్స్ పేట అటవీ క్షేత్రాధికారి పి. శ్రీనివాసరావుకు అదనపు బాధ్యతలు పై అధికారుల ఆదేశాల మేరకు అప్పగిస్తున్నట్లు ప్రస్తుత క్షేత్రాధికారి తెలిపారు.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com




# చిరంజీవి భక్త మార్కండేయుడు

సనాతన భారతీయ ఆధ్యాత్మిక పరంపరలో చిరంజీవులుగా కీర్తించబడిన మహర్షులలో మార్కండేయుడు ఒకరు. జన్మ మృత్యు చక్రానికి అతీతంగా నిలిచిన భక్తి శక్తికి ప్రతీకగా, ధర్మ బోధకుడిగా, తపస్సు మహిమాన్వితంగా నిలిచిన మహాత్ముడి స్మరణే మాఘ శుద్ధ తృతీయ నాడు జరిగే మార్కండేయ జయంతి. ఈ పవిత్ర దినం భారతీయ ఆలోచనా సంప్రదాయంలో మానవ జీవితానికి సంబంధించిన మౌలిక ప్రశ్నలకు సమాధానంగా నిలుస్తుంది. ఆయుష్షు పరిమితమా? మృత్యువు అపరాజితుడా? భక్తి మానవునికి ఏ మేరకు రక్షణగా నిలుస్తుంది? అనే ప్రశ్నలకు మార్కండేయ మహర్షి జీవితం సజీవ సమాధానంగా నిలుస్తుంది. మృకండు మహర్షి, మరుద్మతి దంపతులకు జన్మించిన మార్కండేయుడు చిన్ననాటి నుంచే అసాధారణమైన వైదిక సంస్కారాలతో, తపోనిష్ఠతో ఎదిగాడు. బ్రహ్మదేవుని వర ప్రభావంగా ఆయుష్షు పదహారు సంవత్సరాలకు పరిమితమైనా, ఆ కాలాన్ని సార్థకంగా మలచుకోవడమే లక్ష్యంగా ఆయన జీవితాన్ని తీర్చిదిద్దు కున్నాడు. ఆయుష్షు తక్కువనే వాస్తవం ఆయనను నిరాశకు గురి చేయలేదు. భక్తి ద్వారానే శాశ్వతత్వాన్ని పొందవచ్చన్న నమ్మకం ఆయన తపస్సుకు పునాది అయింది. చిన్న వయసులోనే శివారాధనలో లీనమై, ప్రాణాయామం, జపం, ధ్యానం ద్వారా తన అంతరంగ శక్తిని వికసింప జేశాడు.పదహారవ ఏట యముడు తన పాశంతో సమీపించిన సందర్భం భారతీయ పురాణ సాహిత్యంలో అత్యంత ఉద్వేగభరితమైన ఘట్టంగా నిలుస్తుంది. మృత్యువు ముఖాముఖి ఎదురైన వేళ మార్కండేయుడు భయపడలేదు. శివలింగాన్ని ఆలింగనం చేసుకొని, పరమశివుని శరణు వేడుతూ, నిరంతర జపంలో లీనమయ్యాడు. యమపాశం శివలింగాన్ని తాకిన క్షణమే, లింగాంతర్భూతుడైన శివుడు ఉద్భవించి, యముడిని శిక్షించి, మార్కండేయుడికి చిరంజీవిత్వాన్ని ప్రసాదించాడు. ఇది మృత్యువుపై విజయం కాదు; భక్తి ద్వారా భయంపై సాధించిన విజయం. శైవ సిద్ధాంతంలో ఈ సంఘటన మృత్యుంజయ తత్వానికి మూలంగా భావించ బడుతుంది."త్ర్యంబకం యజామహే సుగంధిం పుష్టివర్ధనం?" అనే మహామృత్యుంజయ మంత్రం ఆరోగ్య, ఆయుర్దాయ, మోక్ష ప్రదాయకంగా విశ్వసించ బడుతుంది. మార్కండేయుడి జీవితమే ఈ మంత్ర తాత్పర్యానికి సజీవ ఉదాహరణగా నిలుస్తుంది. మార్కండేయ మహర్షి పేరుతో అనుసంధానమై ఉన్న మహామృత్యుంజయ మంత్రం కేవలం శబ్ద సమూహం కాదు; అది జీవన తత్వానికి ప్రతీక. ఆయుష్షు, ఆరోగ్యం, మనోబలం, మోక్షం అనే నాలుగు స్థాయిలను సమన్వయ పరిచే మంత్రంగా ఇది పరిగణింప బడుతుంది. ఈ మంత్రాన్ని ఆచరించిన భక్తుడే మార్కండేయుడని పురాణాలు చెబుతాయి. అందుకే మాఘ శుద్ధ తృతీయ నాడు ఈ మంత్ర జపానికి విశేష ప్రాధాన్యం కలదు.

మార్కండేయుడు కేవలం భక్తుడే కాదు; గొప్ప దర్శనికుడు, పురాణ వేత్త, ధర్మ ప్రచారకుడు. మార్కండేయ పురాణం ఆయన పేరుతోనే ప్రసిద్ధి చెందింది. ఇందులో దేవీ మహాత్మ్యం వంటి శక్తి ఉపాసనకు మూలమైన భాగాలు ఉన్నాయి. శైవ?శాక్త?వైష్ణవ సంప్రదాయాల మధ్య సమన్వయ దృష్టిని ప్రతిబింబించే గ్రంథమిది. మహాభారతంలో ఆయన ధర్మరాజు యుధిష్ఠిరునికి ఉపదేశించిన ధర్మబోధలు, భాగవత పురాణంలో ప్రళయ దర్శన ఘట్టాలు, ఆయన తత్వదృష్టికి నిదర్శనాలు. విశ్వ వినాశన సమయంలోనూ జీవ సత్యం ఎలా కొనసాగుతుందో ఆయన అనుభవాల ద్వారా పురాణాలు వివరిస్తాయి.మాఘ శుద్ధ తృతీయ నాడు మార్కండేయ జయంతిని అనేక ప్రాంతాల్లో శివారాధనతో జరుపుకుంటారు. శివాలయాల్లో రుద్రాభిషేకాలు, ఏకాదశ రుద్రాభిషేకాలు, మహామృత్యుంజయ హోమాలు నిర్వహించడం సంప్రదాయం. ఆయుష్షు వృద్ధి, వ్యాధి నివారణ, కుటుంబ శ్రేయస్సు కోసం భక్తులు ఉపవాస దీక్షలు చేపడతారు. ఈ ఆచారాల వెనుక ఉన్న భావం భయ నివారణ, ఆత్మబల వికాసం. శరీరానికి మందులు అవసరమైనట్లే, మనసుకు విశ్వాసం అవసరమన్న సత్యాన్ని ఈ జయంతి గుర్తుచేస్తుంది. మార్కండేయ జయంతి యొక్క తాత్విక సందేశం నేటి సమాజానికి మరింత ప్రాసంగికం. వేగవంతమైన జీవన శైలి, అనిశ్చిత భవిష్యత్తు, వ్యాధులు, మానసిక ఒత్తిళ్లు మానవుణ్ని భయగ్రస్తుడ్ని చేస్తున్న వేళ, భక్తి ఒక పారాయణం కాదు; అది జీవన ధైర్యమని మార్కండేయుడి జీవితం చాటి చెబుతుంది. మృత్యువు అనివార్యమైనప్పటికీ, మృత్యుభయానికి లోనుకాకుండా జీవించవచ్చుని, ధర్మం?నమ్మకం?తపస్సు కలిసినప్పుడు మానవుడు అంతర్గతంగా చిరంజీవి అవుతాడని ఈ జయంతి బోధిస్తుంది. ఈ విధంగా మాఘ శుద్ధ తృతీయ మార్కండేయ జయంతి ఒక పురాణ స్మరణ మాత్రమే కాదు; మానవ జీవితానికి దారిదీపంగా నిలిచే ఆధ్యాత్మిక చైతన్య దినం. ఆయుష్షు కన్నా ఆశయం గొప్పదని, భయం కన్నా భక్తి బలమైనదని, శరీరం నశించినా సత్యాన్వేషణ నిత్యమని మార్కండేయ మహర్షి జీవితం శాశ్వతంగా మనకు గుర్తు చేస్తూనే ఉంటుంది.

# నేల విషతుల్యమవుతోంది

- 2 పేజి తరువాయి
ప్రజల ఆరోగ్యంపై పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలాగే ప్రతి రైతు సేంద్రియ సాగు వైపు మళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.దేశంలో అత్యంత సారవంతమైన భూములు ఉన్నప్పటికీ యువత ఉపాధి కోసం విదేశాలకు వెళ్లాల్సి వస్తోందని నారాయణ అన్నారు. విత్తనాలు, ఎరువుల కంపెనీలు కార్పొరేట్‌ల చేతుల్లో ఉండటంతో లాభాలు బడా కంపెనీలకే చేరుతున్నాయని విమర్శించారు. చివరి ఊపిరి వరకు కమ్యూనిస్టు పార్టీలోనే పనిచేస్తానని స్పష్టం చేశారు.

ఈ సదస్సులో త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి కూడా పాల్గొని ప్రసంగించారు. భూమి పవిత్రతను కాపాడుకోవాల్సిన

అవసరం ఉందని, అత్యాశ వల్ల ప్రకృతి సమూల నాశనం అవుతోందని హెచ్చరించారు. హైబ్రిడ్ సాగు, పశుపోషణ వల్ల రోగాలు పెరుగుతున్నాయని, నేటి ఆహారం ఎక్కువగా కలుషితమైందని తెలిపారు. ప్రకృతి బాగుంటేనే మనిషి జీవించగలడని, భూమికీ ప్రాణం ఉందని, దానికి కూడా విరామం ఇవ్వాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్‌ను మించిన గమ్యస్థానం లేదు

- 2 పేజి తరువాయి
అది ఒక వ్యూహాత్మక ప్రయోజనం (స్ట్రాటజిక్ అడ్వాంటేజ్) అని పారిశ్రామిక దిగ్గజాలకు చెప్పినట్లు 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు. "భారత్‌లోకి వస్తున్న విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో (ఖీణ×) దాదాపు నాలుగో వంతు వాటాతో, మా వ్యాపార నిర్వహణ వేగం ఏపీని ఒక ప్రధాన పెట్టుబడుల కేంద్రంగా నిలబెట్టింది. దీర్ఘకాలిక వృద్ధి కోసం మాతో భాగస్వాములు కావాలని ప్రపంచ పరిశ్రమలను ఆహ్వానిస్తున్నాను" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.

2047 నాటికి భారతదేశం ప్రపంచ శక్తిగా ఎదుగుతుందని, ఈ పరివర్తనలో ఆంధ్రప్రదేశ్ ముందు వరుసలో నిలుస్తుందని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఆంధ్రప్రదేశ్ ఆకర్షించిందని అధికారిక విడుదల వెల్లడించింది. ఈ సెషన్‌లో గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, ఫ్యూయల్, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, లాజిస్టిక్స్, తయారీ రంగాల్లో ఉన్న అపారమైన పెట్టుబడి అవకాశాలపై చర్చ జరిగింది.

**భవిష్యత్ ప్రణాళికలు, ప్రభుత్వ మద్దతు**

వివిధ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వ విధానాలను, పెట్టుబడి అవకాశాలను చంద్రబాబు నాయుడు విస్తృతంగా వివరించారు. గ్రీన్ అమ్మోనియా, గూగుల్ పెట్టుబడులు, ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్ గురించి పారిశ్రామికవేత్తలకు తెలిపారు. స్పేస్ సిటీ, పోర్టులు, విమానాశ్రయాలు, హైవే కనెక్టివిటీ వంటి అంశాలపై తాము ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో సంకీర్ణ ప్రభుత్వం పెట్టుబడిదారులకు అన్ని విధాలా అండగా నిలుస్తోందని భరోసా ఇచ్చారు. వ్యవసాయ, వైద్య రంగాల్లో డ్రోన్‌లను వినియోగించనున్నట్లు, 2026 నాటికి ఆంధ్రప్రదేశ్ నుంచి డ్రోన్ అంబులెన్స్‌ను ప్రారంభించాలని యోచిస్తున్నట్లు వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న 1,054 కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతం, పోర్టులు, విమానాశ్రయాలే తమ బలం అని సీఎం పేర్కొన్నారు. రాబోయే 3-4 ఏళ్లలో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

**దావోస్ అనుభవం, మారిన పరిస్థితులు**

"నేను దశాబ్దాలుగా దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదికకు హాజరవుతున్నాను. ప్రతిసారీ ఇక్కడికి వచ్చినప్పుడు పారిశ్రామికవేత్తలు, నిపుణుల నుంచి కొత్త విషయాలు నేర్చుకుంటాను. కొత్త ఆలోచనలను పంచుకుంటాను. టెక్నాలజీతో సహా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులను తెలుసుకుని, దానికి అనుగుణంగా విధానాలను రూపొందిస్తాను. దావోస్‌లో ప్రపంచ పారిశ్రామికవేత్తల ఆలోచనలను అర్థం చేసుకుని రాష్ట్రాన్ని వ్యాపార అనుకూల రాష్ట్రంగా మారుస్తున్నాం" అని చంద్రబాబు అన్నారు.

"నాలెడ్జ్ ఎకానమీ (జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థ) దేశ ఆర్థిక వ్యవస్థను మార్చేస్తుంది. సంపద సృష్టి జరుగుతుంది. భారతీయులు, ముఖ్యంగా తెలుగు ప్రజలు టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ముందున్నారు. టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకుంటేనే అద్భుతమైన ఫలితాలు సాధించగలం. ప్రపంచంలో మరే దేశానికీ లేని యువశక్తి భారత్‌కు ఉంది. దేశానికి ప్రస్తుతం అసమానమైన, సమర్థవంతమైన నాయకత్వం ఉంది. గతంలో ఆంధ్రప్రదేశ్‌కు పారిశ్రామికవేత్తలను తీసుకురావడం చాలా కష్టంగా ఉండేది. ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదు. తెలుగు ప్రజల విజయాలు, ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఒక సానుకూల అంశంగా మారాయి" అని చంద్రబాబు వివరించారు.

# ఆ కంపెనీని కొనమంటారా, వద్దంటారా...

టెస్లా, స్పేస్‌ఎక్స్ అధినేత, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మరోసారి తన సోషల్ మీడియా పోస్ట్‌తో సంచలనం సృష్టించారు. యూరప్‌కు చెందిన అతిపెద్ద బడ్జెట్ ఎయిర్‌లైన్ 'ర్యాన్‌ఎయిర్'ను కొనుగోలు చేయమంటారా? అంటూ తన ఎక్స్ ఖాతాలో ఒక పోల్ ప్రారంభించారు. ర్యాన్‌ఎయిర్ సీఈఓ మైఖేల్ ఓ'లియరీతో జరిగిన తీవ్ర వాగ్వాదం తర్వాత ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం.ర్యాన్‌ఎయిర్ విమానాల్లో స్టార్‌లింక్ సేవలను ఇన్‌ఫ్లైట్ వైఫైగా ఉపయోగించడంపై మొదలైన వ్యాపార విభేదం వ్యక్తిగత దూషణల వరకు వెళ్లింది. తమ వ్యాపారానికి స్టార్‌లింక్ ఖర్చులు సరిపడవని ర్యాన్‌ఎయిర్ ఆ ప్రతిపాదనను తిరస్కరించింది. ఈ క్రమంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ర్యాన్‌ఎయిర్ సీఈఓ ఓ'లియరీ.. మస్క్‌ను "ఒక ఇడియట్" అని, అతడిని ఎవరూ పట్టించుకోవద్దని వ్యాఖ్యానించారు. దీనిపై మస్క్ ఘాటుగా స్పందిస్తూ ఓ'లియరీ "అట్టర్ ఇడియట్" అని, "అతడిని ఉద్యోగంలో నుంచి తీసేయండి" అని పోస్ట్ చేశారు.

ఈ మాటల యుద్ధం నేపథ్యంలోనే మస్క్.. ర్యాన్‌ఎయిర్‌ను కొనుగోలు చేయాలా వద్దా అని పోల్ నిర్వహించారు. కొద్ది గంటల్లోనే ఈ పోల్‌కు 7,50,000కు పైగా ఓట్లు రాగా, 76.8 శాతం మంది

కొనుగోలుకు మద్దతు తెలిపారు. తనదైన శైలిలో స్పందించిన మస్క్, "ర్యాన్‌ఎయిర్‌ను 'ర్యాన్' అనే వ్యక్తి నడపాలి, అతడిని అసలైన పాలకుడిగా చేయడం మీ విధి" అంటూ చమత్కరించారు. అయితే, ఇది కేవలం సరదా పోలా లేక నిజంగానే టేకోవర్ చేసే ఉద్దేశం ఉందా అనే దానిపై మస్క్ ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. ఈ వ్యవహారం ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.

# క్యాసినోలు, రికార్డింగ్ డ్యాన్సులకు విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చారు

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి మండిపడ్డారు. సంక్రాంతి పండుగను అడ్డుపెట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా కోడి పందాలు, క్యాసినోలు, రికార్డింగ్ డ్యాన్సులకు విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చారని ఆరోపించారు. ఇది పాలనా వైఫల్యానికి నిదర్శనమని ఆమె విమర్శించారు. మహిళల బట్టలు విప్పి నాట్యాలు చేయాలంటూ కూటమి నేతలు బూతులు మాట్లాడుతున్నా, వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని హోంమంత్రి అనితను ప్రశ్నించారు. నడిరోడ్డుపై నిందితులను ఊరేగించే ధైర్యం లేదని ఎద్దేవా చేశారు. కూటమి నేతలకు ఒక న్యాయం, వైసీపీ నేతలకు మరో న్యాయమా అంటూ వరుదు కళ్యాణి నిలదీశారు. కూటమి పాలన అంటే క్యాసినో పాలనగా మారిపోయిందని, రికార్డింగ్ డ్యాన్సులకు ఆంధ్రప్రదేశ్ కేరాఫ్ అడ్రస్‌గా మారిందని మండిపడ్డారు. మేక లేదా కేక్ కట్ చేస్తే కేసులు పెడుతున్న ప్రభుత్వం... మనిషి పీక కోసినా, మహిళలను అవమానించినా ఒక్క కేసు కూడా నమోదు చేయలేదని దుయ్యబట్టారు.ఈ విషయాలపై హోంమంత్రి అనిత తక్షణమే ప్రజలకు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. టీడీపీ అంటే తెలుగుదేశం కాదని, "తెలుగుదేశం డర్టీ పాలన"గా మారిందని వ్యాఖ్యానించారు.

# ఫ్రాన్స్ షాంపేన్ పై 200 శాతం పన్ను..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన ప్రకటన చేశారు. గాజా పునర్నిర్మాణం కోసం తాను ప్రతిపాదించిన శాంతి మండలి (బోర్డ్ ఆఫ్ పీస్)లో చేరేందుకు విముఖత ప్రదర్శించిన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ కు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఫ్రాన్స్ నుంచి అమెరికాలోకి దిగుమతయ్యే వైన్, షాంపేన్ లపై ఏకంగా 200 శాతం సుంకాలు విధిస్తానని హెచ్చరించారు. అయితే, టారిఫ్ లు విధిస్తానంటూ ట్రంప్ చేస్తున్న బెదిరింపులకు తాము లొంగబోమని మాక్రాన్ స్పష్టం చేశారు.

**మండలి నిబంధనలపై మాక్రాన్ అభ్యంతరం..**

ఇజ్రాయెల్ తో జరిగిన యుద్ధంలో గాజా పూర్తిగా చితికిపోయిన విషయం తెలిసిందే. యుద్ధం జరుగుతున్న సమయంలోనే గాజా పునర్నిర్మాణ బాధ్యత తమదేనని ట్రంప్ ప్రకటించారు. శాంతి చర్చలకు మధ్యవర్తిత్వం వహించి ఇజ్రాయెల్ తో యుద్ధం విరమింపజేశారు. గతంలో చెప్పినట్లుగానే గాజా పునర్నిర్మాణం దిశగా ట్రంప్ ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ క్రమంలోనే శాంతి మండలి ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన ట్రంప్.. అందులో చేరాలంటూ వివిధ దేశాలకు ఆహ్వానం పలికారు.

ఫ్రాన్స్ కు కూడా ఆహ్వానం పలకగా.. మాక్రాన్ సున్నితంగా తిరస్కరించారు. శాంతి మండలి నిబంధనలు గాజా ప్రాంతానికే పరిమితం కాదని, మండలి పరిధి విస్తృతంగా ఉందని మాక్రాన్ చెప్పారు. ఐక్యరాజ్యసమితి సూత్రాలకు విరుద్ధంగా ఉండే అవకాశం ఉందన్నారు. అందుకే ట్రంప్ ఆహ్వానాన్ని తిరస్కరించినట్లు మాక్రాన్ వెల్లడించారు.

రష్యా, అర్జెంటీనా, భారత్, పాకిస్థాన్ సహా పలు దేశాలను శాంతి మండలిలో చేర్పించేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నారు. దావోస్‌లో జరగనున్న సదస్సులో దీనిపై సంతకాలు చేయించాలని ట్రంప్ భావిస్తున్నట్లు సమాచారం. మరోవైపు ఈ మండలిలో శాశ్వత సభ్యత్వం ఆశించే దేశాలు కనీసం 1 బిలియన్ డాలర్ల నిధులు సమకూర్చాలని ట్రంప్ నిబంధన పెట్టారు.

# అసెంబ్లీ నుంచి అలిగి వెళ్లిపోయిన గవర్నర్..

- 2 పేజి తరువాయి
నుంచి వాకౌట్ చేసినట్లు సమాచారం.

ఈ పరిణామాలపై గవర్నర్ కార్యాలయం మీడియాకు ఓ ప్రకటన విడుదల చేసింది. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం నేపథ్యంలో సభలో జాతీయ గీతాన్ని పాడకుండా ప్రభుత్వం అవమానించిందని లోక్ భవన్ విమర్శించింది. ప్రాథమిక రాజ్యాంగ విధిని విస్మరించిందని, గవర్నర్ ప్రసంగించడానికి వెళ్లిన సమయంలో మైక్‌ను పదేపదే ఆపివేశారని ఆరోపించింది. అసెంబ్లీలో తరచూ జాతీయగీతాన్ని అవమానిస్తుండడాన్ని సహించలేక గవర్నర్ సభలో నుంచి వెళ్లిపోయారని తెలిపింది. ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగ కాపీలో అసత్య, నిరాధారమైన ప్రకటనలు ఉండడంతో ఆ కాపీని చదవడానికి గవర్నర్ నిరాకరించినట్లు పేర్కొంది. రాష్ట్రంలో దళితులపై జరుగుతోన్న దారుణాలు, మహిళలపై లైంగిక హింస వంటి సమస్యల గురించి ప్రసంగ కాపీలో ప్రస్తావించలేదని లోక్‌భవన్ తన ప్రకటనలో ఆరోపించింది.

**సభను అవమానించడమే..: సీఎం స్టాలిన్**

అసెంబ్లీ నుంచి గవర్నర్ ఆర్.ఎన్.రవి వాకౌట్ చేయడంపై సీఎం స్టాలిన్ స్పందిస్తూ.. సభా సాంప్రదాయాన్ని, నైతికతను గవర్నర్ ఉల్లంఘించారని విమర్శించారు. ప్రభుత్వం రూపొందించే ప్రసంగ కాపీలో గవర్నర్ అభిప్రాయాలను చేర్చాలన్న నిబంధన ఎక్కడా లేదని స్టాలిన్ గుర్తుచేశారు. గవర్నర్ ఆర్.ఎన్.రవి ఉద్దేశపూర్వకంగానే సభను అవమానించడానికి ఇలాంటి పనులు చేస్తున్నారని సీఎం ఎం.కే.స్టాలిన్ మండిపడ్డారు.

# ఇకపై నితిన్ నబినే నా బాస్.. నేను కార్యకర్తను మాత్రమే

బీజేపీ నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబిన్ (46) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ చరిత్రలోనే అత్యంత పిన్న వయసులో ఈ పదవిని చేపట్టిన నేతగా ఆయన రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టినీ ఆకర్షించాయి. "ఇకపై పార్టీ వ్యవహారాల్లో నితిన్ నబిన్ నా బాస్, నేను ఒక సాధారణ కార్యకర్తను మాత్రమే" అని మోదీ పేర్కొన్నారు.మంగళవారం ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన 'సంఘటన్ పర్వ్' కార్యక్రమంలో నితిన్ నబిన్ ఎన్నికను అధికారికంగా ప్రకటించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, మాజీ అధ్యక్షుడు జేపీ నడ్డా.. నూతన అధ్యక్షుడిని సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. పార్టీ రాజ్యాంగానికి అనుగుణంగా ప్రజాస్వామ్యబద్ధంగా సంస్థాగత ఎన్నికలు జరిగాయని తెలిపారు. "ప్రభుత్వ అధినేతగా నాకు ఎంత అనుభవం ఉన్నా, అన్నింటికంటే ముందు నేను బీజేపీ కార్యకర్తను. ఈ విషయంలో గర్వపడతాను" అని మోదీ అన్నారు. "వికసిత భారత్ నిర్మాణానికి రానున్న 25 ఏళ్లు చాలా కీలకం. ఈ ముఖ్యమైన సమయంలో నితిన్ నబిన్ పార్టీని ముందుకు నడిపిస్తారు. ఆయన ఒక మిలీనియల్ (జనరేషన్ వై... జెన్ జెడ్ కు ముందు తరం), యువ శక్తితో పాటు సంస్థాగత అనుభవం కూడా ఉంది" అని ప్రధాని ప్రశంసించారు.అటల్ జీ, అద్వానీజీ నుంచి జేపీ నడ్డా వరకు పార్టీ అధ్యక్షులుగా చేసిన సేవలను మోదీ గుర్తు చేసుకున్నారు. నాయకులు మారినా పార్టీ సిద్ధాంతాలు, దిశ మారవని స్పష్టం చేశారు. అనంతరం మాజీ అధ్యక్షుడు జేపీ నడ్డా మాట్లాడుతూ.. క్షేత్రస్థాయి నుంచి వచ్చిన యువకుడైన నితిన్ నబిన్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టడం చరిత్రాత్మకమని అన్నారు. పార్టీకి మార్గనిర్దేశం చేసిన ప్రధాని మోదీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కేవలం ఒక్కరే నామినేషన్ వేయడంతో బీజేపీ జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల ఎలక్టోరల్ కాలేజ్ నితిన్ నబిన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

# మీవల్లే పోలీసులపై నమ్మకం పెరిగింది..

- 2 పేజి తరువాయి
బాధ్యతగా వ్యవహరించిన తీరును మంత్రి కొనియాడారు. ఈ సందర్భంగా జయశాంతి కుటుంబ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.జయశాంతి వంటి వారి నిబద్ధత వల్ల పోలీసు శాఖపై ప్రజల్లో మరింత గౌరవం, నమ్మకం పెరుగుతాయని మంత్రి అనిత అన్నారు. జయశాంతి చూపిన స్ఫూర్తి ప్రశంసనీయమని పేర్కొన్నారు. హోంమంత్రిని కలిసేందుకు జయశాంతి ఆసక్తి చూపగా, త్వరలోనే తప్పకుండా కలుద్దామని అనిత హామీ ఇచ్చారు.ఈ విషయంపై మంత్రి అనిత ఎక్స్ వేదికగా ప్రత్యేకంగా పోస్టు పెట్టారు. పోలీసుల గౌరవాన్ని పెంచిన జయశాంతిని సోషల్ మీడియాలో అభినందించిన ప్రతిఒక్కరికీ పోలీస్ శాఖ తరఫున ధన్యవాదాలు తెలిపారు.

# వైఎస్ వివేకా హత్య కేసు.. సుప్రీంకోర్టులో కీలక పరిణామం

- 2 పేజి తరువాయి
సవాల్ చేస్తూ ఆయన కుమార్తె సునీతా రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈరోజు విచారణ చేపట్టింది. సునీత తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు సూచనల మేరకు ట్రయల్ కోర్టును ఆశ్రయించినప్పటికీ, తమ పిటిషన్‌లో ప్రస్తావించిన కీలక అంశాలను పూర్తిగా పరిగణలోకి తీసుకోలేదని ఆయన తెలిపారు. పిటిషన్‌లో లేని అంశాల ఆధారంగా పరిమిత స్థాయిలో మాత్రమే పాక్షిక దర్యాప్తుకు అనుమతిచ్చారని, ఇది న్యాయసమ్మతం కాదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ధర్మాసనం స్పందిస్తూ, కేసులో ఇంకా దర్యాప్తు అవసరమా అనే విషయంపై సీబీఐ స్పష్టత ఇవ్వాలని కోరింది. దీనిపై సీబీఐ తరఫు న్యాయవాది స్పందిస్తూ, దర్యాప్తు అధికారితో చర్చించి పూర్తి వివరాలు సమర్పించేందుకు రెండు వారాల గడువు కావాలని తెలిపారు. దీంతో తదుపరి విచారణను ఫిబ్రవరి 5కు సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

## 120 బంతుల్లో 74 డాట్ బాల్స్.. RCB జట్టులో
# అదరగొడుతున్న లేడీ హేజల్ వుడ్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టులో జోష్ హేజల్ వుడ్ ఎలాంటి బౌలింగ్ తో ఆకట్టుకున్నాడో తెలిసిందే. పిచ్ తో సంబంధం లేకుండా ఎలాంటి స్టార్ బ్యాటర్ అయినా ఈ ఆసీస్ బౌలర్ కంట్రోల్ చేయగలడు. స్వింగ్, బౌన్స్ తో పాటు లైన్ అండ్ లెంగ్త్ తో దడ పుట్టే బంతులను వేస్తాడు. గత సీజన్ ఐపీఎల్ లో హేజల్ వుడ్ పవర్ ప్లే బౌలింగ్ చూస్తే షాక్ అవ్వాల్సిందే. బ్యాటర్లు రెచ్చిపోయే పవర్ ప్లే లో.. హేజాల్ వుడ్ తన వైవిధ్యమైన బంతులతో డాట్ బాల్స్ వేసేవాడు. డాట్ బాల్స్ వేయడంలో ఈ ఆసీస్ పేసర్ తనకు తానే సాటి. మహిళా ప్రీమియర్ లీగ్ లో కూడా ఒక పేసర్ హేజాల్ వుడ్ ను గుర్తు చేస్తుంది. డబ్ల్యూపీఎల్ నాలుగో సీజన్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) అమ్మాయిలు రప్ఫాడిస్తున్నారు. ఆడిన ఐదు మ్యాచ్‌ల్లోనూ గెలిచి అందరికంటే ముందే ప్లేఆఫ్స్ బెర్తు ఖరారు చేసుకున్నారు. ఈ సీజన్ లో ఆర్సీబీ విజయాల్లో ఇంగ్లాండ్ ఫాస్ట్ బౌలర్ లారెన్ బెల్ తన బౌలింగ్ తో విజయాల్లో కీలక పాత్ర పోషిస్తూ వచ్చింది. ఆడిన మ్యాచ్ ల్లో పొదుపుగా బౌలింగ్ చేసింది. 5 మ్యాచ్ ల్లో 9 వికెట్లు పడగొట్టిన బెల్.. ఓవరాల్ గా 120 బంతుల్లో ఏకంగా 74 డాట్ బాల్స్ వేసి ఆశ్చర్యపరిచింది. ఆడిన 5 మ్యాచ్ ల్లో నాలుగు ఓవర్ల కోటా వేసిన ఈ ఇంగ్లాండ్ పేసర్ ఒక్క మ్యాచ్ లో కూడా 30 పరుగులు ఇవ్వకపోవడం విశేషం.

తొలి మ్యాచ్ ల్లో నాలుగు ఓవర్లలో కేవలం 14 పరుగులే ఇచ్చి ఒక వికెట్ పడగొట్టింది. రెండు మ్యాచ్ లో నాలుగు ఓవర్లలో 16 పరుగులే ఇచ్చి ఒక వికెట్ తీసుకుంది. మూడో మ్యాచ్ ల్లో 29 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు.. నాలుగో మ్యాచ్ లో 26 పరుగులు ఇచ్చి మూడు వికెట్లను తన ఖాతాలో వేసుకుంది. తాజాగా సోమవారం (జనవరి 19) గుజరాత్ జెయింట్స్ పై నాలుగు ఓవర్లలో 24 పరుగులు ఇచ్చి వికెట్ తీసుకుంది. పవర్ ప్లే లో లారెన్ బెల్ ప్లేయర్లను కట్టడి చేయడంతో ఆర్సీబీ జట్టుకు పట్టు లభిస్తోంది. బెల్ బౌలింగ్ ను పొగుడుతూ ఫ్యాన్స్ లారెన్ బెల్ నుఆర్సీబీ మెన్స్ జట్టులోని జోష్ హేజాల్ వుడ్ తో పోలుస్తున్నారు. ఆర్సీబీ మహిళా జట్టులో కూడా ఒక హేజల్ వుడ్ ఉందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**ప్లే ఆఫ్స్ కు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు:**

సోమవారం (జనవరి 19) జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ 61 రన్స్ తేడాతో గుజరాత్ జెయింట్స్‌ను ఓడించింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 178/6 స్కోరు చేసింది. యంగ్ సెన్సేషన్ గౌతమి నాయక్ (55 బాల్స్‌లో 7 ఫోర్లు, 1 సిక్స్‌తో 73) మెరుపు ఇన్నింగ్స్‌తో చెలరేగి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. రిచా ఘోశ్ (27), కెప్టెన్ స్మృతి మంధాన (26) కూడా రాణించారు. గుజరాత్ బౌలర్లలో కాశ్మీ గౌతమ్, గార్డ్‌నర్ చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం ఛేజింగ్‌లో గుజరాత్ 20 ఓవర్లలో 117/8 స్కోరు మాత్రమే చేసి ఓడింది. కెప్టెన్ యాష్లే గార్డ్‌నర్ (43 బాల్స్‌లో 5 ఫోర్లు, 1 సిక్స్‌తో 54) తప్ప మిగతా బ్యాటర్లు ఫెయిలయ్యారు. సయాలీ సత్ఘారే (3/21) మూడు వికెట్లతో దెబ్బకొట్టింది. గౌతమి నాయక్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది.

# కిషాన్ ఇన్.. అర్షదీప్ ఔట్: తొలి టీ20కి ఆసక్తికరంగా టీమిండియా ప్లేయింగ్ 11



**హైదరాబాద్ పెన్ పవర్:** న్యూజిలాండ్ తో వన్డే సిరీస్ చేజార్చుకున్న టీమిండియా.. టీ20 సిరీస్ కోసం సిద్ధమవుతోంది. 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ లో భాగంగా తొలి టీ20 బుధవారం (జనవరి 21) నాగ్‌పూర్ వేదికగా విదర్భ క్రికెట్ అసోసియేషన్ లో జరగనుంది. వరల్డ్ కప్ స్వదేశంలో జరగనుండడంతో ఈ 5 టీ20 మ్యాచ్ లను ఇండియా ప్రాక్టీస్ గా ఉపయోగించుకోవాలని చూస్తుంది. సూర్య కుమార్ యాదవ్ కెప్టెన్సీలోని టీమిండియా అన్ని విభాగాల్లో పటిష్టంగా కనిపిస్తుంది. మ్యాచ్ సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభం కానుంది. తొలి టీ20 మ్యాచ్ లో ఇండియా ప్లేయింగ్ 11 ఎలా ఉండబోతుందో ఇప్పుడు చూద్దాం. అభిషేక్ శర్మతో పాటు సంజు శాంసన్ ఇన్నింగ్స్ ను ఆరంభించనున్నారు. బ్యాకప్ వికెట్ కీపర్ ఇషాన్ కిషాన్ మూడో స్థానంలో ఆడే అవకాశం ఉంది. వరల్డ్ కప్ కు కిషాన్ సెలక్ట్ అయ్యాడు. మరోవైపు శ్రేయాస్ కేవలం న్యూజిలాండ్ టీ20 సిరీస్ కు మాత్రమే ఎంపికయ్యాడు. ఈ కారణంగా గాయపడిన తిలక్ వర్మ స్థానంలో జట్టులో వచ్చిన శ్రేయాస్ అయ్యర్ కు ప్లేయింగ్ 11లో చోటు దక్కే అవకాశాలు లేవు. వరల్డ్ కప్ స్క్వాడ్ లో ఉన్న కిషాన్ కు ఛాన్స్ ఇవ్వనున్నట్టు సమాచారం. నాలుగో స్థానంలో కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ బ్యాటింగ్ కు వస్తాడు. ఐదో స్థానంలో ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య స్థానానికి ఎలాంటి ఢోకా లేదు.ఆరో స్థానంలో రింకూ సింగ్ లేదా శివమ్ దూబేలలో ఒకరు జట్టులోకి రానున్నారు. దూబే ఆల్ రౌండర్ కావడంతో ఛాన్స్ లభించే అవకాశం ఉంది. ఏడో స్థానంలో వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్ స్థానం పక్కా. ఎనిమిదో స్థానంలో హర్షిత్ రానాకు ఛాన్స్ దక్కొచ్చు. ఇటీవలే న్యూజిలాండ్ తో జరిగిన వన్డే సిరీస్ లో హర్షిత్ బౌలింగ్ తో పాటు బ్యాటింగ్ లోనూ అదరగొట్టాడు. దీంతో జట్టు యాజమాన్యం రానా వైపే మొగ్గు చూపుతున్నట్టు సమాచారం. స్పెషలిస్ట్ స్పిన్నర్లుగా కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి స్థానాలు కన్ఫర్మ్ అయిపోయాయి. ఫాస్ట్ బౌలర్ గా జస్ప్రీత్ బుమ్రా జట్టులో కొనసాగుతాడు. తొలి టీ20కి రింకూ సింగ్, అర్షదీప్ సింగ్, ఇషాన్ కిషాన్,రవి బిష్ణోయ్ బెంచ్ కు పరిమితమయ్యే అవకాశాలు ఉన్నాయి.

**న్యూజిలాండ్ తో తొలి టీ20కి ఇండియా ప్లేయింగ్ 11 (అంచనా)**

అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషాన్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), జస్ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్

# ఇండియాలో వరల్డ్ కప్ ఆడం.. ఐసీసీ ఒత్తిడికి ఆలోచన మార్చుకోము: బంగ్లాదేశ్ స్పోర్ట్స్ అడ్వైజర్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న 2026 ఐసీసీ టీ20 వరల్డ్ కప్ లో బంగ్లాదేశ్ ఆడే సూచనలు కనిపించడం లేదు. భద్రతా కారణాలు చూపిస్తూ ఇండియాలో అడుగు పెట్టమని ఇప్పటికే బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఐసీసీకి చాలా సార్లు చెప్పింది. అయితే ఐసీసీ బంగ్లాదేశ్ కు మరోసారి ఆలోచించుకోమని అవకాశం ఇచ్చింది. బుధవారం (జనవరి 21) లోపు తమ సమాధానాన్ని చెప్పాల్సిందిగా డెడ్ లైన్ విధించింది. ఈ డెడ్ లైన్ విధించిన మాత్రానా బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నిర్ణయంలో ఎలాంటి మార్పు ఉండదని బంగ్లాదేశ్ క్రీడా సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ మంగళవారం (జనవరి 20) ఖరాఖండిగా చెప్పారు.

ఒకవేళ ఇండియా రావడానికి బంగ్లాదేశ్ నిరాకరిస్తే టోర్నమెంట్ నుంచి తొలగించబడుతుంది. బంగ్లాదేశ్ స్థానంలో మరో జట్టు వరల్డ్ కప్ ఆడుతుంది. ర్యాంకింగ్స్ ప్రకారం స్కాట్లాండ్ జట్టు బంగ్లాదేశ్ స్థానంలో ఆడనుంది. భద్రతా సమస్యల వల్లే ఇండియాలో పర్యటించేందుకు తాము వెనకడుగు వేస్తున్నామని బంగ్లాదేశ్ బోర్డు ఇప్పటికే చాలాసార్లు తమ నిర్ణయాన్ని వెల్లడించింది. సాధ్యమైన పరిష్కారం

వరల్డ్ కప్ లో తమ స్థానాన్ని వేరే జట్టుతో రీప్లేస్ చేస్తారనే బెదిరింపు ఉన్నప్పటికీ బంగ్లాదేశ్ జట్టు ఇండియాకు వచ్చి క్రికెట్ ఆడమని నజ్రుల్ స్పష్టంగా చెప్పారు. నజ్రుల్ విలేకరులతో మాట్లాడుతూ..“భారత క్రికెట్ బోర్డు ఒత్తిడికి ఐసీసీకి తలొంచి మాపై ఒత్తిడి తీసుకు రావడానికి ప్రయత్నిస్తుంది. షరతులు విధించడం ద్వారా మాపై ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నిస్తే మేము ఆ షరతులను అంగీకరించము“. అని నజ్రుల్ అన్నారు. ఐసీసీ విధించిన గడువుకు ఇంకా ఒక్క రోజు మాత్రమే ఉండడంతో నజ్రుల్ తమ నిర్ణయాన్ని ఖరాఖండిగా చెప్పుకొచ్చాడు. కోసం మరోసారి ఐసీసీతో చర్చలు జరుపుతామని తెలిపింది. ఒక పక్క ఐసీసీ బంగ్లాదేశ్ భద్రతకు హామీ ఇచ్చినా ఆ దేశ క్రికెట్ బోర్డు ఇండియా రావడానికి సిద్ధంగా లేదు.టీ20 వరల్డ్ కప్ షెడ్యూల్ ప్రకారం ఇండియాలో బంగ్లాదేశ్ మొత్తం నాలుగు లీగ్ మ్యాచ్‌లు ఆడనుంది. మూడు కోల్‌కతాలో ఒకటి ముంబైలో జరగనుంది. ఫిబ్రవరి 7న వెస్టిండీస్, ఫిబ్రవరి 9న ఇటలీ, ఫిబ్రవరి 14న ఇంగ్లాండ్ తో కోల్‌కతాలో మ్యాచ్ లు ఆడనుంది. ఫిబ్రవరి 17న ముంబైలో నేపాల్ తో మ్యాచ్ ఆడాల్సి ఉంది.

# నాకు ఎలాంటి లిమిట్స్ లేవు.. ఐటెం సాంగ్స్ కు రెడీ!





సోషల్ మీడియా వాడకం పెరిగిన తర్వాత ఎవరికి నచ్చింది వాళ్లు రాసేసుకుంటున్నారు. ఎదుటి వారు రాసిన దాంట్లో ఎంత నిజముందనేది కూడా పట్టించుకోకుండా ఆ వార్తలను ప్రచారం చేస్తుంటారు మరికొందరు. ఇలానే రూమర్లు మొదలవుతాయి. అయితే ఈ రూమర్లు పబ్లిక్ లైఫ్ లో ఉండే సెలబ్రిటీలపై ఎక్కువగా వస్తుంటాయనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.

**మైసా షూటింగ్ లో రష్మిక బిజీ**

నేషనల్ క్రష్ రష్మిక మందన్నాపై కూడా ఇలాంటి వార్తలెన్నో వచ్చాయి. ఛలో సినిమాతో టాలీవుడ్ కు హీరోయిన్ గా పరిచయమైన రష్మిక చాలా తక్కువ టైమ్ లోనే అగ్ర హీరోలందరి సరసన నటించి స్టార్ హీరోయిన్ గా ఎదిగారు. గతేడాది కుబేర, ది గర్ల్‌ఫ్రెండ్ సినిమాలతో ప్రేక్షకుల్ని విపరీతంగా మెప్పించిన రష్మిక ప్రస్తుతం మైసా అనే సినిమాతో బిజీగా ఉన్నారు.

**అప్పట్నుంచి ఒకేలా పని చేస్తున్నా**

అయితే రష్మిక ఎంత బిజీగా ఉన్నా ఫ్యాన్స్ తో మాత్రం రెగ్యులర్ గా టచ్ లోనే ఉంటారు. రీసెంట్ గా ఓ చిట్ చాట్ లో ఫ్యాన్స్ ప్రశ్నలకు సమాధానాలిస్తూ పలు ఇంట్రెస్టింగ్ విషయాలను చెప్పారు రష్మిక. తాను 2016 నుంచి ఇప్పటివరకు ఒకేలా పని చేస్తున్నానని, అన్ని భాషల్లో, అన్ని రకాల జానర్ల సినిమాల్లోనూ యాక్ట్ చేయాలనేదే తన కోరిక అని రష్మిక చెప్పుకొచ్చారు.

**డబ్బు కోసమే రూమర్లు క్రియేట్ చేస్తారు**

తనకు భాష పరంగా ఎలాంటి లిమిట్స్ లేవని, తాను నటినని, నటి పని ఆడియన్స్ ను ఎంటర్టైన్ చేయడమేనని, ఒక్కొక్కరికి ఒక్కో తరహా సినిమాలు నచ్చుతుంటాయని, అందుకే అందరినీ మెప్పించడానికి డిఫరెంట్ డిఫరెంట్ సినిమాలు చేయడానికి ట్రై చేస్తుంటానని ఆమె చెప్పారు. ఇక నెగిటివిటీ గురించి మాట్లాడుతూ, కొందరు కావాలని వ్యూస్ తో వచ్చే డబ్బు కోసం రూమర్లు క్రియేట్ చేస్తారని, మొదట్లో అవి విని చాలా బాధ పడ్డానని, తర్వాత వాటిని ఫేస్ చేయాలో నేర్చుకున్నానని, లైఫ్ లో జరిగిన ప్రతీ విషయం నుంచి ఏదొకటి నేర్చుకుంటూ ముందుకెళ్తున్నట్టు రష్మిక చెప్పారు.

**నేనేమీ హీరోని కాదు**

ఇండస్ట్రీలో అందరికంటే ఎక్కువ రెమ్యునరేషన్ తీసుకునే హీరోయిన్ తానేనని వస్తున్న వార్తలపై కూడా రష్మిక రియాక్ట్ అయ్యారు. అందరూ అంటున్నట్టు, అనుకుంటున్నట్టు ఆ వార్త నిజమైతే బావుంటుందని, తాను కూడా దాని కోసమే వెయిట్ చేస్తున్నానని, ఎక్కువ రెమ్యూనరేషన్ తీసుకోవడానికి తానేమీ హీరోని కాదని చెప్పిన రష్మిక, ఐటెం సాంగ్స్ చేయడానికి కూడా తాను సిద్దమేనని, కానీ ఆ సినిమాలో లీడ్ రోల్ కూడా తానే చేయాలని అప్పుడే స్పెషల్ సాంగ్స్ చేస్తానని రష్మిక చెప్పారు. కాకపోతే ఓ ముగ్గురు డైరెక్టర్లు అడిగితే తాను లీడ్ రోల్ కాకపోయినా సరే వారి సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ చేయడానికి రెడీ అని, కానీ ఆ డైరెక్టర్లు ఎవరనేది మాత్రం తాను చెప్పనని రష్మిక వెల్లడించారు.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com